ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజా సినీవార్తలతో నిలువదుమన్నది. | తప్పక చదవండి

హైదరాబాదు
మంగళవారం
3—3—1981

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 327
పుటలు : 6
వెల : 40 పైసలు

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

రైతుల తీసుకున్న స్వల్పకాలిక ఋణాల చెల్లింపు వ్యవధి 3 ఏళ్ళకు పెంపు

హైదరాబాదు, మార్చి 2: అంటువారల వాగాణి, లేదా పడికరాల మెట్ట లోపు భూస్థితిగల రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనడానికి ఇచ్చిన స్వల్పకాలిక ఋణాలను మూడు సమానమైన వార్షిక వాయిదాలలో తీర్చడానికి అనువుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చేనెల ఒకటవ తేదీనుంచి మూడేళ్ళలో ఈ ఋణాలు వారు తీర్చవచ్చు.

ఈ ఋణాలపై సాధారణ వడ్డీనుమాత్రమే వసూలు చేస్తారు.

గత నాలుగేళ్ళుగా రాష్ట్రంలో ఏర్పడుతున్న ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యవసాయదారులు స్వల్పకాలిక ఋణాలు తీర్చలేని స్థితిలో పడినందున ఈ విధమైన వెసులుబాటు కల్పించినట్లు ప్రభుత్వ ప్రకటనలో వివరించారు.

ఋణాలు తీసుకున్న ప్రతి రైతూ రెవిన్యూ లెక్కల ప్రకారం ఎంత చెల్లించవలసివున్నదీ సాధారణ వడ్డీతో లెక్కకట్టి, ఆ బకాయిని మూడేళ్లలో చెల్లించేట్లు సర్దుబాటు చేయడానికి జిల్లా కమిటీలు ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి మూడేళ్ళ వ్యవధికాలం మొదలవుతుంది. జిల్లా కమిటీకి జాయింట్ కలెక్టర్ అధ్యక్షుడుగా వుంటారు. జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్, జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సభ్యులుగా వుంటారు.

వ్యవసాయదారులు సహకార బాంకులకు బాకీవున్నఋణాల చెల్లింపు వ్యవధిని మార్చుతూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీచేసింది.

పాక్ విమానం కాబూల్‌కు హైజాక్

ఇస్లామాబాదు, మార్చి 2: కరాచీ నుంచి పెషావర్ వయనిస్తున్న పాకిస్తాన్ ఎంబాసీ లైన్స్ దేశీయ సర్వీసు విమానాన్ని మాజీ ప్రధాని భుట్టో మద్దతుదారు ఒకరు ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌కు సోమవారంనాడు బలవంతంగా మళ్లించాడు.

ఇది బోయింగ్ 720 తరహా విమానం. 128 మంది ప్రయాణికులు, 11 మంది విమాన సిబ్బంది ఇందులో వున్నారు. పెషావర్‌లో దిగబోయే ముందు ఒక వ్యక్తి కాక్‌పిట్‌లో ప్రవేశించి పైలట్ సిబ్బందిని బెదిరించి విమానాన్ని మళ్లించినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

కాబూల్‌లో విమానం దిగిన తర్వాత, దారి మళ్లింపుదారు తనపేరు అలంగీర్‌అని, జి. జి. భుట్టో స్థాపించిన, ప్రస్తుతం విపక్షంలో వున్న "పీపుల్స్ పార్టీ సభ్యుడనని చెప్పుకొన్నట్లు పాకిస్తాన్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది అంతా క్షేమంగా వున్నారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం నడిపేందుకు కొత్తగా ఏర్పడిన ప్రతిపక్ష ఐక్య సంఘటనలో పీపుల్స్ పార్టీ కూడా భాగస్వామిగా వున్నది. సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా సహకార నిరసన దినం పాటించవలసిందిగా ఐక్య సంఘటన పార్టీలు పిలుపు ఇచ్చాయి.

నిరసన దినం సందర్భంగా వేలాది న్యాయవాదులు సోమవారం కోర్టులు బహిష్కరించారు. వేతనాలు పెంచాలని కోరుతూ డాక్టర్లు, టీచర్లు సమ్మె చేశారు.



ఆళ్లగడ్డ పోలీసులు గొల్లూరి గ్రామంలోని వడ్ల ఉద్దండాచారి వద్ద నుండి 303 నెం. రైఫిల్, 1 నాటు పిస్తోలు, నాటు బాంబులు స్వాధీనం చేసుకున్నారు.

ఆర్డినెన్స్‌ల స్థానే బిల్లులతోపాటు వివరణ పత్రాలు: ప్రభుత్వానికి సభాపతి ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 2: ఆర్డినెన్సుల స్థానే శాసనసభలో ప్రవేశపెట్టే బిల్లులతో ఆయా ఆర్డినెన్సులను జారీ చేయవలసి వచ్చిన కారణాలను తెలిపే వివరణ పత్రాలను ఇకనుండి దాఖలు చేయాలని శాసనసభ సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు ప్రభుత్వాన్ని ఆదేశించారు.

శాసనసభలో సోమవారంనాడు వాణిజ్య పన్నులు, భూమి, గ్రామీణ పరిశ్రమలమంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు 1981, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను (సవరణ) రెండవ బిల్లును సభ ఆమోదానికి ప్రతిపాదించినప్పుడు జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి తీసి ఆర్డినెన్సును జారీ చేయడానికి దారితీసిన పరిస్థితులను తెలిపే వివరణ పత్రాన్ని దాఖలు పరచకపోవడం ధర్మసందేహాన్ని కలిగిస్తుందని వెలిబుచ్చారు.

ఈ విషయంపై మంత్రులకు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య కొంత సేపు వాగ్వివాదం జరిగింది. బిల్లు ప్రతిపాదించిన సమయంలో సభాధ్యక్ష స్థానంలో శ్రీ కె. గోవిందరావు ఉన్నారు.

కొంత సేపు వాగ్వివాదం జరిగిన తరువాత సభాపతి శ్రీ ప్రభాకరరావు అధ్యక్ష స్థానంలోకి వచ్చి, ధర్మసందేహాలపై రూలింగ్ ఇస్తూ, ఆర్డినెన్సును జారీచేసే అనంతరం సభలో అది బిల్లుగా వచ్చినప్పుడు ఆర్డినెన్సును ఎందుకు జారీ చేశామో చెప్పడం అవసరమని, పార్లమెంట్‌లో ఇటువంటి సంప్రదాయం ఉన్నదని, ఇక్కడ కూడా పెట్టకొంటే బాగుండేదని అన్నారు. సభా నిబంధనలలో వివరణ పత్రాన్ని దాఖలు చేయాలని చెప్పలేదని అనడం అనవసరమని ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుత బిల్లుపై వివరణ ఇవ్వనవసరం లేదని మంత్రిని సభాపతి ఆదేశిస్తూ ఇకనుండి ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులకు కూడా అటువంటి పత్రాలను జత పరచాలన్నారు.

బిల్లును సభలో ప్రతిపాదించగానే శ్రీ జైపాల్‌రెడ్డి తీసి ఆర్డినెన్సును ఎందుకు జారీ చేయవలసి రావడానికి గల పరిస్థితులను తెలిపే వివరణ ఇవ్వలేదని ధర్మసందేహం లేవనెత్తుతూ, బిల్లును వాయిదా వేసుకోవాలన్నారు.

బిల్లుతో బాటు వివరణ పత్రాన్ని జత పరచకపోవడం సభను అగౌరవపరిచేదిగా ఉన్నదని మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్‌పార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య పేర్కొన్నారు.

బిల్లులతో బాటు వివరణ పత్రాలను ఇకముందు ఇవ్వగలవని శాసనమండలిలో మంత్రి నాయకుడు ప్రభుత్వం వక్రాశ్రమిగా ఇవ్వారని శ్రీ జైపాల్‌రెడ్డి గుర్తు చేశారు.

బిల్లులతో వివరణ పత్రాలు దాఖలు చేయాలని సభా నిబంధనలలో లేదనీ, అలాంటి అవసరమనుకుంటే నిబంధనా సంఘం సమావేశంలో నిర్ణయించుకోవచ్చునని న్యాయ, శాసనసభ వ్యవహారాలశాఖల మంత్రి శ్రీ ఈ. అయ్యపురెడ్డి అన్నారు.

ఎగువ సభలో సభా నాయకుడు ఏమి చెప్పాలో తమకు తెలియదని మంత్రి శ్రీ మాణిక్‌రావు అన్నారు.

బిల్లును ప్రతిపాదించడానికి వివరణ ఇవ్వవలసిందిగా శ్రీ గోవిందరావు మంత్రిని ఆదేశించారు.

ఈ బిల్లువల్ల పెద్ద నష్టం లేదనీ, అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో వచ్చిన వరిసీజన్‌వల్ల ప్రభుత్వం లాభం పొందే ఉద్దేశ్యంతో ఆర్డినెన్సును జారీ చేశామని మంత్రి శ్రీ మాణిక్‌రావు జవాబిచ్చారు.

మంత్రి వివరణతో తృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు పదే పదే ధర్మ సందేహాలు లేవనెత్తుతున్నతరుణంలో సభాపతి శ్రీ ప్రభాకరరావు అధ్యక్ష స్థానంలోకి వచ్చారు.

ఆర్డినెన్సు జారీ చేసినప్పుడు దానికిగల కారణాలను ప్రభుత్వం తెలపడం ప్రాథమిక చర్య అని శ్రీ కె. గోవిందరావు అన్నారు.

1981 జనవరి 21 వ తేదీన జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రతిపాదింపబడిందని మంత్రి శ్రీ మాణిక్‌రావు చెప్పారు. బిల్లు ఉద్దేశ్యాలను వివరిస్తూ, ధాన్యం, బియ్యంపై అమ్మకం పన్ను విధింపు విషయంలో కొన్ని పరిపాలనాపరమైన చిక్కులను అధిగమించు ఉద్దేశ్యంతోరాష్ట్రంలో ధాన్యంపై మొదటి కొనుగోలుస్థానంవద్ద, బియ్యంపై మొదటి అమ్మకంస్థానంవద్ద నాలుగు శాతం పన్ను విధించాలని, భారత ఆహారసంస్థ, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, రాష్ట్ర సహకారమార్కెటింగ్ సమస్యపై పన్ను విధించి వసూలు చేయు విషయంలో పరిపాలనాపరమైన చిక్కులను నివారించడానికిగాను ఆ సంస్థలపై నడరు పన్ను విధించుటకు సంబంధించిన నిబంధనను వదలివేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దన్నారు.

ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ, శ్రీ పి. సుందరయ్య దీనివల్ల రైతులు, వినియోగదారులపై భారం పడుతుందనీ, రైతులను వేధించడానికే ఇది ఉపయోగపడుతుందనీ దీనిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

"పెద్ద పెద్ద వ్యాపారులతో ప్రభుత్వం కుమ్మక్కు అయి చేసిన బిల్లు ఇది. గిట్టుబాటు ధరలు లేనిని రైతులు గగ్గోలు పెడుతుంటే వారికి మరింత "క్షారాన్ని" చేసే బిల్లు. దీనిని ఉపసంహరించుకోవాలి అని శ్రీ పి. జనార్దనరెడ్డి [లోక్‌దల్] వివరించారు.

శ్రీ గోవిందరావు [క] మాట్లాడుతూ, మధ్య దళారీలు పన్ను ఎగవేయడానికి ఈ బిల్లు దోహదం చేయగలదన్న అనుమానం కలుగుతోందన్నారు.

శ్రీ వడ్డె రంగారావు [జ] కోస్తాలోని కొన్ని పట్టణాలనుండి హైదరాబాదుకు వందలాది లారీలలో బియ్యం దొంగ రవాణా జరుగుతోందని, వారు పన్ను ఎగ వేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టుకోలేకపోతోందనిఅన్నారు. దొంగ వ్యాపారం చేసే వారికి ఈ బిల్లు ఎక్కువ ఉపయోగపడగలదన్న అనుమానాన్ని ఆయన వ్యక్తపరిచారు.

మార్క్సిస్ట్‌పార్టీ ఉప నాయకుడు శ్రీ ఎం. వెంకటేశ్ చట్టబద్ధమైన తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ బిల్లు విపక్షాలకు ప్రత్యక్షం సహాయం చేసేందుకు, రైతులను నష్టపరిచేందుకు ఈ బిల్లు తోడ్పడగల దన్నారు. ప్రభుత్వం మిల్లు యజమానులతో కుమ్మక్కు అయ్యిందనీ, ఈ బిల్లు రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నదనీ, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.

బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ మాణిక్‌రావు జవాబిస్తూ, ఈ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమైనది కాదన్నారు. ఈ బిల్లువల్ల వారికి లాభమైతే తాము బిల్లును ఉపసంహరించుకోవడానికి సిద్ధమే నన్నారు.

శ్రీ వెంకటేశ్ ప్రతిపాదించిన చట్టబద్ధమైన తీర్మానంపై జరిగిన వోటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా 11, ప్రతికూలంగ 68 వోట్లువచ్చి తీర్మానం వీగిపోయింది.

బేరర్ బాండ్‌ల బిల్లుకు నిరసనగా లోక్‌సభలో పతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 2: ప్రత్యేక బేరర్ బాండ్ల పథకం దేశానికి మేలు చేయగలదని ఆర్థికమంత్రి శ్రీ వెంకటరామన్ లోక్‌సభలో సమర్థించారు.

ఈబాండ్లను కొనేవారికి ప్రభుత్వం కొన్ని రక్షణలు, సదుపాయాలు కల్పించటాన్ని సవాలు చేస్తూ ప్రతి పక్షాలు బిల్లు ప్రవేశాన్ని అడ్డం గొట్టటానికి ప్రయత్నించాయి. ఈ సందర్భంగా జరిగిన రెండు గంటల చర్చకు సమాధానమిస్తూ శ్రీవెంకటరామన్ గుప్తధనాన్ని వెలికి తీయటానికి గతంలో ఇరాటి చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు.

బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 110 వోట్లు, ప్రతికూలంగా 40 వోట్లు వచ్చాయి. మొగ్గరు వోటింగ్‌లకి పాల్గొనలేదు. వోటింగ్ తరువాత మంత్రి బిల్లును ప్రవేశ పెట్టగానే సి. ఎం. కె. సభ్యులు మినహా మిగిలిన ప్రతిపక్షాల వారందరూ సభనుండి వాకౌట్ చేశారు.

ప్రతి పక్షాల విమర్శలకు జవాబిస్తూ, శ్రీ వెంకటరామన్ ఇందువల్ల తమ పార్టీకి రాజకీయ ప్రయోజనం చేకూరగల్గన ఆరోపణను ఖండించారు. గుప్తధనం పెరుగుదలను అరికట్టటానికి గతంలో అనేకులు జరిపిన పరిణామాలు బాండ్ల పథకం గుప్తధనం స్వచ్ఛంద ప్రకటన పథకం వంటివే ఈపథకంకూడా అని ఆయన అన్నారు. పై రెండు పథకాలవల్ల ఆర్థిక వ్యవస్థకు మేలుచేకూరిందన్నారు. బాంకులకు వెసులు జరిగి ద్రవ్య చెలామణి వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందనీ, ద్రవ్యోల్బణం పెరుగుతుందనీ, పేదల ఇక్కట్లు అధికం కాగలవనీ వివరించారు.

గుప్త ధనాన్ని అరికట్టనిదే ధరల పెరుగుదలను అరికట్టలేమన్నారు. ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తున్న ఈ గుప్తధనాన్ని అ ప్రతిపక్షాలు ప్రభుత్వానికి ఒక విన్నపం పంపారని మంత్రి తెలియజేశారు.

దుర్భిక్ష పాంతాలకు పయోజనకరంగా రాష్ట్రంలో నీటి సరఫరాకు కొత్త పద్ధతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 2: కృష్ణా, గోదావరి జలాల పంపిణీ గురించి, ట్రిబ్యునల్‌తీర్పులు ఇచ్చినప్పట్నుంచీ, రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలన్నిటికీ నీరు సరఫరా చేసేందుకు వీలుగా, అన్నిపార్టీల ప్రతినిధులతో సంప్రతించి, ఒక కార్యక్రమం రూపొందించడానికి, భారీనీటిపారుదల శాఖ మంత్రి శ్రీ జి. వి. సుధాకరరావు అంగీకరించారు.

అవసరమైన ప్రాంతాలకు నీటిసరఫరా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీ సుధాకరరావు సోమవారం ఉదయం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

నీటిపారుదల వ్యవస్థ పునర్వ్యవస్థీకరించడానికి, పంటల సరళిని మార్చు వెయడానికి ఎక్కువ విస్తీర్ణమైన భూమిని ఆరుతడి కిందకు తీసుకురావడానికి కొంత వ్యవధి పడుతుందని మంత్రి వివరించారు.

అంతకుముందు డాక్టర్ వి. ఇమాదాన కృష్ణారావు (ఇం.కాం.) అడిగిన ప్రధాన ప్రశ్నకు శ్రీ సుధాకరరావు జవాబిస్తూ, వెలుగోడు వద్ద రిజర్వాయర్ నిర్మించే ప్రతిపాదన లేదని అన్నారు.

కృష్ణా నీటి విషయంలో కేటాయింపులు ఇదివరకే జరిగిపోయాయని, కావున వెలుగోడు వద్ద రిజర్వాయర్ నిర్మించే విషయం పరిశీలించ వీలులేదని అన్నారు.

డాక్టర్ ఇమాదాన కృష్ణారావు వెలుగోడు రిజర్వాయర్ నిర్మిస్తేనే జడ్చర్ల, సిద్ధవటం తాలూకాలకు సేద్యపు నీటివసతి కలుగుతుందనీ, అది నిరంతర దుర్భిక్ష ప్రాంతమని అన్నారు.

ఈ దశలో సి. పి. ఎం. నాయకుడు శ్రీ సుందరయ్య జోక్యం చేసుకొని, రాయలసీమ, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొన్ని తాలూకాలు నిరంతరం దుర్భిక్షానికి గురి అవుతున్నాయని, అందువల్లబచావత్ సంఘం తీర్పువల్ల సమకూరే నీటిని దుర్భిక్ష ప్రాంతాలకు సరఫరా చేసేందుకు వీలుగా సమస్యను పునరాలోచన చేయాలని మంత్రికి సూచించారు.

అవసరమైన ప్రాంతాలకు నీరుసరఫరా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీ సుధాకరరావు వివరించారు.

శ్రీ సుందరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కరువు ప్రాంతాలకు 145 టి. ఎం. సి. నీరు అవసరమని అన్నారు. గోదావరి నుండి 45 టి. ఎం. సి. తరలిస్తే వుందని అయన పేర్కొన్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి అయ్యాక కరువు ప్రాంతాలు నుంచి 36 టి. ఎం. సి. నీరు లభిస్తుందని, కాగా మిగిలిన నీరు ఎలా లభ్యమవుతుందని శ్రీ సుందరయ్య ప్రశ్నించారు.

పుష్కల నీటివనరు కరువు ప్రాంతాలకు సర్దాలని, ఎక్కువ నీరు వినియోగపరచే పంటలకు నీరుత్పాదన పరచి, ఆరుతడి ప్రాంతాన్ని పెంచాలని, లేకపోతే ప్రాంతీయ విభేదాలు పొయాయనంటే శ్రీ సుందరయ్య హెచ్చరించారు. కరువు ప్రాంతాన్నిబట్టి, 5 నిముషాలో నీరు సరఫరా చేసే పద్ధతులు కైకొనాలని ఆయన కోరారు.

శ్రీ సుందరయ్య వాదంలో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, రాష్ట్రంలోని అన్నిప్రాంతాలకు నీరు అందుబాటు చేయడానికి పాంతాలు త్యాగం చేయాలని, సంయమనాన్ని పాటించాలని, అందుకు ప్రజలు ప్రభుత్వంలో సహకరించాలని శ్రీ సుధాకరరావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో నీటివనరులను సాధ్యమైనంగా అన్ని ప్రాంతాలకు సరఫరా చేయాలని, ఇందుకు జల సంపదను అభివృద్ధి చేయడానికి మంత్రి, రెవిన్యూస్ కాంగ్రెస్ (ఐ) పార్టీలో సహా, ప్రతిపక్షాలలో కూడా పర్యటించి నిర్ణయాలు కైకొనాలని సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు సూచించారు. అందుకు మంత్రి తమ అంగీకారాన్ని తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాలో నాగావళి నదిపై తోటపల్లి వద్ద జలాశయం నిర్మించే విషయం స్థానిక శాసనసభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకోవలసిందిగా, సభాపతి శ్రీ ప్రభాకరరావు, భారీనీటిపారుదల శాఖమంత్రి శ్రీ జి. వి. సుధాకరరావుకు సలహా నిచ్చారు.

అంతకుముందు శ్రీ కె. వి. కూర్మనాయుడు (ఇం. కాం.) అడిగిన ప్రశ్నకు, శ్రీ సుధాకరరావు జవాబిస్తూ, బరిస్సాలో కుదిరిన ఒప్పందం మేరకు మన రాష్ట్రానికి కేటాయించిన 16 టి. ఎం. సి. నీటిని ఉపయోగించుకునే నిమిత్తం పార్వతీపురం తాలూకాలోని తోటపల్లి గ్రామం వద్ద ప్రస్తుతం వున్న రెగ్యులేటర్‌కు 200 మీటర్ల ఎగువన నాగావళిపై రిజర్వాయర్ నిర్మించే ప్రతిపాదన వుందని అన్నారు. ద్వర్యుత్పూర్తి అయితే గాని ఎన్ని గ్రామాలు మునిగిపోతాయో తెలియదని మంత్రి పేర్కొన్నారు. ఈ జలాశయంవల్ల పార్వతీపురం తాలూకాకు ప్రయోజన కలుగుతుందని శ్రీ సుధాకరరావు చెప్పారు. రిజర్వాయర్ స్థలాన్ని మార్చాలనుకుంటే పునరావాసం కల్పించవలసిందిగా గ్రామస్తులు ప్రభుత్వానికి ఒక విన్నపం పంపారని మంత్రి తెలియజేశారు.

శ్రీ చీకటి పరశురామనాయుడు (ఇం.కాం.) ప్రభుత్వం ప్రత్యామ్నాయ పథకం రూపొందించాలని సూచించారు. తోటపల్లి వద్ద జలాశయం నిర్మిస్తే 22 గ్రామాలు మునిగిపోతాయని, 13 వేల ఎకరాల ఆయకట్టు మునిగిపోతుందని అన్నారు.

నాగావళి నీరు సత్వరం వినియోగానికి రిజర్వాయర్ అవసరమని మంత్రి అన్నారు. జలాశయం నిర్మాణం ఇంకా దర్యాప్తు దశలో వుందని మంత్రి అన్నారు.

బంగారుపేట వద్ద జలాశయం నిర్మిస్తే మంచిదని శ్రీ కూర్మనాయుడు సూచించారు.

సభ్యుల ఆందోళనను దృష్టిలో పెట్టుకొని, వారితో సంప్రతించి నిర్ణయం కైకొనవలసిందిగ సభాపతి భారీనీటిపారుదల శాఖమంత్రికి సూచించారు.

కార్పొరేషన్‌ల బిల్లుకు సవరణల తిరస్కరణ: నిరసనగా పతిపక్ష శాసన సభ్యుల వాకౌట్

[ఆంధ్రపత్రికప్రతినిధి

హైదరాబాద్, మార్చి 2: హైదరాబాద్, విశాఖపట్నం, మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్థికాధికారాలు పెంచే బిల్లులో తాము సూచించిన సవరణలు తిరస్కరించినందుకు నిరసనగా శాసన సభలో ప్రతిపక్ష సభ్యులందరూ సోమవారం వాకౌట్ చేశారు.

గవర్నర్ గత డిసెంబరులో జారీ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్డినెన్స్ తిరస్కరించ వలసిందిగా సభను కోరుతూ మార్చిన్నట్ల శాసనసభా పక్షం ఉప నాయకుడు శ్రీ పద్మనాభయ్య వోటింగ్ ప్రవేశపెట్టిన చట్టపరమైన తీర్మానం వోటింగ్‌లో వీగిపోయింది.

అతర్వాత శ్రీ వోంకార్ బిల్లుపై మాట్లాడుతూ, ఈ బిల్లు కార్పొరేషన్ కమిషనర్‌లకు సర్వాధికారాలు కట్టబెడుతుందని విమర్శించారు. కార్పొరేషన్ పీలు కమిషనర్ వద్ద వుండరాదని అన్నారు. ఈ బిల్లు అంశాలను 1978 నవంబర్ నుంచి అమలు చేయడం చట్ట విరుద్ధమని, స్టాండింగ్ కమిటీలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పులిముబ్బయ్య, బా. జ. పా. సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి కూడా బిల్లును వ్యతిరేకించారు.

మున్సిపల్ కార్పొరేషన్లు చేసే ఖర్చుల తనిఖీకి ద్రవ్య వినియోగ పరిశీలనా సంఘాలు నియమించే బదులు తనిఖీలను తొలగించడం ప్రజా ప్రతినిధులను మభ్యపరుచు ప్రయత్నం నిర్లక్ష్యం చేయడమేనని మార్చిన్నట్ల పద్మం నాయకుడు శ్రీ పి. సుందరయ్య నిందించారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య విరుద్ధమని శ్రీ రెడ్డి రంగారావు [జనత] తీవ్ర పదజాలంతో విమర్శించారు.

ప్రభుత్వ ఉద్దేశ్యం జారీచేసి, బిల్లు అంశాలను 1978 నుంచి అమలు చేయడం శ్రీ జైపాల్ రెడ్డి ఖండించారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 25 ఏళ్ళు క్రితం నాటిదనీ, ధరలు పెరిగినందున్న కమిషనర్, కార్పొరేషన్ ఇచ్చే కాంట్రాక్టు మొత్తాలు పెంచుటకూ అధికారాలు ఇవ్వడం అవసరం అని మంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి సమర్థించారు. శాసనసభ ఆమోదం లభిస్తుందనే నమ్మకంతో బిల్లు ఆశయాల అమలుకు ఉత్తర్వు జారీ చేశామని, అవి అన్నారు.

శాసనం పరిధిలో పని చేయాలి తప్ప, శాసనం లేనిచే ఉత్తర్వు చేయడం అక్రమమని, శ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. స్పీకర్ శ్రీ కోన ప్రభాకరరావు కూడా శ్రీ రెడ్డితో ఏకీభవించారు.

గతంలో రాయలసీమ అమల్లోకి వచ్చే విధంగా శాసనాలు చేసే అధికారం శాసన సభకు వుందని శ్రీఅయ్యపు రెడ్డి అన్నారు. శాసన సభ ఆమోదిస్తుందనే ఉత్తర్వు చేశామని చెప్పారు.

[శాసన సభ ఆమోదిస్తుందని మంత్రి గారు హామీ చేయగలరా?] అని శ్రీ సుందరయ్య [మార్క్సిస్టు] ప్రశ్నించారు.

పార్లమెంటు సంప్రదాయం మేరకు న్యాయాన్యాయాలపై స్పీకర్ రూలింగ్ ఇస్తారని, సభ నిర్ణయించాలని శ్రీ కోన ప్రభాకరరావు అన్నారు. తీర్మానం ప్రతిపక్షం చట్ట పరమైన తీర్మానాలు తీసుకువచ్చి అధికార బిల్లును ఆమోదించింది.

గతంలో కాలయందని బిల్లు అంశాల అమలును నిలపగా శ్రీ జైపాల్ రెడ్డి [జనత] వాకౌట్ చేశారు. కమిషనర్‌కు నిర్వాహకాలు కట్టబెట్టేందుకు వాకౌట్ చేస్తున్నట్లు శ్రీ సుందరయ్య చెప్పారు. వాకౌట్ చేస్తున్నట్లు శ్రీ పులిముబ్బయ్య [కమ్యూనిస్టు], పి. జనార్దన రెడ్డి [లోక్‌దల్] శ్రీ ఎస్.ఎస్.ఎస్. రెడ్డి [భా. జ. పా] ప్రకటించారు.

కళాదర్శనం

"కాదు, కేవో దివ్యశక్తు లున్నాయని ఆయన నమ్మకం"

1024 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 2

ఉప్పు ఆదాయం పన్ను గత బడ్జెట్ నాటికి 46 లక్షం టన్నుల మేరకు ఉన్నదనీ, దీని నుంచి 1024 కోట్లకుపైగా నష్టం వచ్చిందనీ రు. 1024 కోట్లకుపైగా నష్టం వచ్చిందనీ పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాజ్యసభలో వెల్లడించారు.

ఆంధ్రపత్రిక

శ్రీ దుర్మతి నామ సంవత్సర పూర్ణ శాస్త్రీయ పంచాంగము

దైవజ్ఞ చింతామణి శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది.

కాపీలు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.

విడిప్రతి వెల రు. 2-50

రిజిస్టర్డు బుక్‌పోస్టులో — రు. 5-00

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆంధ్రపత్రిక

ప్రకటన

ఇటీవలి కాలంలో వార్తాపత్రికల ఉత్పత్తి ఖర్చులు, సిబ్బంది వేతనాలు బాగా పెరిగాయి. ఈ కారణంగా ఆంధ్రపత్రిక దినపత్రిక (హైదరాబాదు ఎడిషన్) వెల 1-3-81 నుంచి యీ దిగువ విధంగా పెంచడము తప్పనిసరి అయింది.

మామూలు రోజులు 0.40 పైసలు

ఆదివారం సంచిక వెల 0.50 పైసలుగానే వుంటుంది

పాఠకులు, చందాదారులు అనివార్యమైన ఈ పెంపకాన్ని సహృదయంతో స్వీకరించి, ఎప్పటి వలె సహకరిస్తారని ఆశిస్తున్నాము.

బిజినెస్ మేనేజరు
ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పే అండ్ అకౌంట్స్ ఆఫీసు, హైదరాబాద్

ప్రకటన

ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లించ వలసివున్న బిల్లులన్నీ వేరటానికి ఆఖరు తేది : 1981 మార్చి 10. బిల్లులన్ని పే అండ్ అకౌంట్స్ ఆఫీసు లోని కౌంటర్లవద్ద 9—3—1981 నాటికి పనివేళలలో దాఖలు పర్చవలెను. 1981 మార్చి 10 నాడు బిల్లులు సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే తీసుకోబడును. ఈతేదీవిడచి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మార్చి 81 జీతపు బిల్లులతప్ప వేరే ఇతర బిల్లులు తీసుకోబడవు.

DIPR No. 332/C2/Advt/81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి కార్యాలయము, మెదక్ జిల్లా, హెడ్ క్వార్టర్సు: సంగారెడ్డి.

నెంబరు: సి/5060—80 తేదీ: 18—2—1981

వేలము ప్రకటన

విషయం : — అగ్రికల్చర్—మెదక్‌కు సంబంధించిన ప్లాంట్ ప్రొటెక్షన్ పరికరములు, వనికి రాని పరికరములు — కండెమ్నేషన్ గురించి వేలం ప్రకటన —

ఇందు మూలంగా తెలియ జేయునదేమనగా ఈ దిగువ తెల్పిన పనికిరాని ప్లాంట్ ప్రొటెక్షన్ పరికరములు అనుకూలమైన లాట్లలో బహిరంగవేలం ద్వారా ది.24.3.81 నాడు ఉదయము 11 గంటలకు జిల్లాపరిషత్ కాంపౌండ్, అవరణం, సంగారెడ్డి [మెదక్ జిల్లా]లో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ఆఫ్ అగ్రికల్చర్ [అకౌంట్స్] సంగారెడ్డి సమక్షంలో అమ్మబడును.

వ.నెం.	పరికరములపేరు.	పనికిరాని వాటి సంఖ్య.

చేతిలో వాడబడు స్ప్రేయర్లు

[ఎ] అగ్రిమాక్స్	18 నెంబర్లు.
[బి] మారుతి.	1 నెంబరు.

ఆసక్తిగల పాటదారులు ఒక్కొక్క లాటుకు రూ. 200—లను డిప్యూటీడైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి కార్యాలయంలో వేలం ప్రారంభం కాకముందే డిపాజిట్ చేసి, లాస్టై రసీదును పొందవలెను. వేలం ముగిసిన వెంట ఈ డిపాజిట్ సొమ్ము వాపసు చేయబడును. వేలంచేయబడు పనికిరాని ప్లాంట్ ప్రొటెక్షన్ పరికరములను ప్రభుత్వ పెలవుదినములు అగా రెండవ శనివారం మరియు ఆదివారంలు మినహా వేలంకు రెండు రోజులు ముందుగా ఆఫీసు వేళలలోపల్చి తనిఖీ చేసుకోవచ్చును.

షరతులు:

1. పాట్ల పాటదారు/పాటదారుల పేర్ల వేలం భాయపరచబడును.
2. వేలం ఎవరికేరైతే భాయపరచబడునదో అట్టివారు వేలంమొత్తం సొమ్మును వేలం ముగిసిన వెంటనే ఆఫీసులో జమకట్టవలెను.
3. పాటపాడిన పాటదారులు— ప్లాంట్ ప్రొటెక్షన్ పరికరములను వేలం జరిగిన 24 గంటలలోగా తీసుకొనివేయవలెను. గడువులోగా సామగ్రి తీసుకోపని పక్షంలో, ఎట్టినోటీసు లేకుండా డిపాజిట్‌చేసివున్న సొమ్ము భుక్తపరుచుకోబడును.
4. ఏ కారణమును తెలుపకుండానే ఏవేని విదాలకు సంబంధించిన నోటీసులను తిరస్కరించు అధికారం ఈక్రింది సంతకముదారునికి గలదు.

(సం) ఆర్. రఘుపతిరావు,
డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్.

DIPR No. 333/C2/Advt-/81

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.

(A State Government Undertaking)

టెండరు నోటీసు

ఈ దిగువ తెల్పిన విధంగా డైరీయరియొక్క దిగువ మార్గాలలో పాలను రవాణా చేయుటకై రవాణా కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు.	మార్గపు పేరు	రోజుకు సుమారు పాలు దూరం	రోజుకు ట్రిప్పుల సంఖ్య	కాయ, గ్రేవులో పనిచేసే సుమారు సంఖ్య (ఇతరులు) రూపాయలలో	శుభ్రపరిచే రోజు పాలు పోయవలసిన	కాంట్రాక్టు కాలం
1	2	3	4	5	6	4
1.	వి.కోట—పలమనేరు.	214	2	1260	ఆరు టన్నులు	వాహనం ఉపయోగించిన తేదీ నుండి ఒక సం.
2.	జీ.రెడ్డిపల్లి—జీ.రెడ్డిపల్లి	58	1	240	వ్యాను	డిటో
3.	వి.కోట—కుప్పంమార్గం	105	1	440	వ్యాను	డిటో
4.	వి.కోట—నయునేరి	40	1	300	వ్యాను	డిటో

షరతులు

1. టెండరు షెడ్యూళ్ళకు గాను రూ. 20—95 [ఇరువది రూపాయలు తొంబది అయిదు పైసలు] చెల్లించి రీజియన్ మేనేజర్ వారి కార్యాలయము, ఏ.పి. డయరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, చిత్తూరు నుండి ఏ పనిదినమునైనా ఉదయము 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళ కొనుగోలుకై చెల్లించిన సొమ్ముఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
2. టెండరు షెడ్యూళ్ళు తేది :14—3—81 నాడు మధ్యాహ్నము 1.00 గంట వరకు అమ్మబడి మధ్యాహ్నము 2.00 గంటల వరకు తీసుకోబడును. సదరు టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 3.00 గంటలకు టెండరు కమిటీవారిచే, టెండరుదారులు మరియు వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.
3. ధరావత్తు సొమ్ము క్రింద రు. 5,000— [ఐదు వేల రూపాయలు మాత్రం) బ్యాంకు డ్రాఫ్టు రూపంలో పొంది టెండరు షెడ్యూళ్ళలో జతపర్చి పంపవలెను. లేనిచో అవి తిరస్కరించ బడును. ఏవిధమైన నగదు డిపాజిట్లు ఎట్టి పరిస్థితులలోను అంగీకరించ బడవు. ఏ.పి.డి.డి.సి. లిమిటెడ్ నందు సొమ్ము నిల్వయున్నవారి విషయంలో సదరు సొమ్ము ధరావత్తు సొమ్ముక్రింద పర్దుబాటు చేయబడదు. వీరు ధరావత్తు సొమ్ము తప్పకుండా చెల్లిస్తూ బ్యాంకు డ్రాఫ్టులు దాఖలుపరచవలెను
4. ఒకమారు అమ్మబడిన టెండరు షెడ్యూళ్ళు ఇతరుల పేర ఎట్టి పరిస్థితులలోనూ మార్చబడవు.
5. ఏకారణములు చూపకుండగనే అన్ని టెండర్లనూ వాయిదా వేయుటకు లేదా ఏదేని లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు రీజియన్ మేనేజర్ అధికారం గల్గివున్నారు.

(సం) వి. ఆంజనేయులు,
రీజియన్ మానేజర్.
చిత్తూరు రీజియన్. చిత్తూరు.

DIPR No. 511/C3/Advt-II81

మునిసిపల్ ఆఫీసు, మార్కాపురం

R. O. C. NO. 693/81 A 3

షార్టు టెండరు నోటీసు

మార్కాపురం మునిసిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని యీ క్రింద నమోదు పరచిన పనికరములను 1981—82వ సంవత్సరమునకు సరఫరా చేయుటకు గాను మరియు పనిని చేయుటకు గాను సీలువేయబడిన టెండర్లు 17—3—81 మంగళవారం సాయంత్రం 4.00 గంటలకు తీసుకొనబడును. సదరు టెండర్లను హాజరైన టెండరు దార్ల సమక్షములో అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును.

టెండరు షరతులు స్పెసిఫికేషనులు మరియు టెండరు షెడ్యూల్సు మార్కాపురము పురపాలక సంఘ కార్యాలయమునుండి ఆఫీసు పనివేళల వేళలలో పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు 1కి రు.5—00 చొప్పున మునిసిపల్ ట్రజరీలో చెల్లించిపొందవచ్చును. వలయు డిపాజిట్ [ధరావత్తు సొమ్ము] మరియు టెండరు షెడ్యూల్ ఖరీదు 16—3—81 సోమవారం సాయంత్రము 5—00 గంటల లోపల మునిసిపల్ ట్రజరీలో చెల్లించవలయును. సకాలములో వలయు టెండరు డిపాజిట్ కట్టని టెండర్లు మరియు నిర్ణయించిన గడువు తర్వాత వచ్చిన టెండర్లు నిరాకరించ బడును.

వరుస నెంబరు.	పని వివరము లు.	ఎస్టిమేట్ మొత్తము.	ధరావత్తు సొమ్ము.
1.	కన్సర్వెన్సీ పరిక మములు సరఫరా చేయుటకు.	రు. 6,000	రు. 300
2.	పాడి సున్నము [Slacked lime] సరఫరాచేయుటకు	—డిటో—	—డిటో—
3.	కన్సర్వెన్సీ పని వారలకు ఆప్రాన్ [501] టాటా ప్రైమర్స్ నబ్బులు సరఫరా చేయుటకు	—డిటో—	—డిటో—
4.	కన్సర్వెన్సీ సైట్‌సాధ్యాలు మరియు మురుగు నీటి బండ్లకు ఎడ్లవలను సరఫరా చేయుటకూ అవసర మైన బండ్లను తోలువానిని బాడుగ పద్ధతిపైన సరఫరా.	రు.5,000	రు.250.
5.	మునిసిపల్ చిల్డ్రన్స్ పార్కు మెయింటెనెన్స్ మరియు రిపేరు చేయుటకు గాను	రు11,900	రు.595.

(సం) డి. లక్ష్మీనారాయణరెడ్డి, బి.ఎ.ఎల్.ఎల్.బి.,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు. మార్కాపురం మునిసిపాలిటీ.

DIPR No. 497/C3/Advt II/81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు/పి.హెచ్. వారి కార్యాలయము, వాటర్ వర్క్సు సర్కిల్, హైదరాబాద్—500004

చిట్ టెండరు నోటీసు నెం. 178 తేదీ 17-2-81

ఈ క్రింది పనిని ఎల్.ఎస్.కాంట్రాక్టు పద్ధతిపైనదేయుటకై రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు తేది : 3—4—81 నాడు సా. 3 గంటల వరకు సూపరింటెండెంట్ ఇంజనీరు / పి.హెచ్ / వాటర్‌వర్క్సు సర్కిల్, హైదరాబాద్ వారిచే కైరతాబాద్, హైదరాబాద్—500004 నందుగల తమ కార్యాలయము నందు అందుకొనబడును.

వని పే. రు.	ధరావత్తు సొమ్ము డిపాజిట్	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ పి.హెచ్.	టెండరు షెడ్యూలు ఖరీదు.	కాంట్రాక్టు కాలము.
1. ఎస్. 1785 (పార్ట్—II--1967)లో దృఢపరచబడి, 4 ఎం. ఎం. వ్యాసంగల 70.00 ఎం. టి. హెచ్.టి పైపు సప్లయి చేయుట మరియు డెలివరీ ఇచ్చుట.	టెండరుతో రూ.7,665 అగ్రిమెంటు సమయంలో రూ.5,110	ఇన్/పిహెచ్/ హెచ్.డబ్ల్యు డబ్ల్యు—డివిజన్ నెం.5, హైదరాబాద్.	రూ.25 + పోస్టుద్వారా అయితే అదనంగా రూ.5.	2 నెలలు.

2. టెండర్లు అదేరోజు మ. 3—30 గం.లకు (ఐ.ఎస్.టి.)లకు సూపరింటెండింగ్ ఇంజనీరు/పి. హెచ్. వాటర్ వర్క్సు సరిల్, వారివెగాని లేదా వారిచే నియమింపబడిన వారివెగాని తెరువబడును.
3. చలాను/డిమాండు డ్రాఫ్టులో పాటుగా టెండరు డాక్యుమెంట్లు సప్లయికై దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది : 30—3—81.
4. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు క్రింద పనికి ఎడులుగా చూపినసొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ / పి. హెచ్ / హెచ్. డబ్ల్యు డబ్ల్యు డివిజన్ నెం. 5, హైదరాబాద్ వారిపేర జమకట్టి పొందిన చలాను / డిమాండు డ్రాఫ్టు దాఖలుపర్చి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.హెచ్/వాటర్ వర్క్సు సర్కిల్ — హైదరాబాద్—500004 వారి కార్యాలయం నుండి తేది 30—3—1981 వరకు అని పనిరోజులయందు ఆఫీసు పనివేళల వేళలయందు పొందవచ్చును. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

Head of Account: Major Head: "882 Cash Remittances Adjsut — III other Remittances — Items adjustable by P. W. D. Items adjustable towards the cost of tender schedules.

5. ఆలస్యంగాను లేదా ధరావత్తుసొమ్ము లేకుండాను అందుకొనబడు టెండర్లు తిరస్కరించబడును. ధరావత్తు సొమ్మును యీ క్రింది హెడ్‌లో అక్కౌంటుకు జమానాయందు గాని లేదా స్టేట్‌వ్యాంక్‌లో హైదరాబాద్ లేదా స్టేటు బ్యాంక్‌లో ఇండియానందు జమకట్టి పొందిన చలాను గానిలేదా డిమాండు డ్రాఫ్టుగాని జతపర వలెను. ధరావత్తు సొమ్మును కాన్సిల్ నోటుగాని, లేదా ఎడ్జిస్టిమెంట్ సెక్యూరిటీగాని లేదా ఇగినంత డిపాజిట్‌తో తిరి టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

Head of Account: 'K' Deposits and Advances—(B) Deposits not bearing interests — 843 Civil Deposits—P. W. D. Deposits.

6. టెండరు దారుడు తమచేట్లను అక్షరములతోను మరియు అంకెలతోనుకూడింటి యందు చూపవలెను. ప్రతి అంశమునకు ఎంత అగునో మొత్తమును చూపవలెను.
7. టెండరునకు తగిన అధికారం గల ఇకంటాక్ట్ అధికారుల నుండి పొందిన సర్టిఫికేట్ క్లియరెన్సు సర్టిఫికేటును పొంది జతపర వలెను.
8. టెండరు షెడ్యూలులు కొనుగోలు చేయుటకై పంపువేళలతో పాటు టెండరులో దరులు యీదిగువ సూచనలు యివ్వవలసిందిగా కోరుచున్నాము

1. తరగతి—II లేదా అంతకు పైబడిన తరగతి కాంట్రాక్టరుగా జాబితాలో నున్నట్లు పుస్తకపునకలు
2. గత రెండేండ్లకాలంలో యీ డిపార్టుమెంటునందు నిర్వహించియున్న పనులు జాబితాను ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే సర్టిఫై చేయబడిన కాపీ.
3. ప్రస్తుతం గలపనులు— ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే సర్టిఫై చేయబడిన కాపీ.

9. ఏకారణం తెలియ జెయకనే ఏటెండరునైనా లేదా అన్ని టెండర్లనూ తిరస్కరించు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీరు పి. హెచ్. వాటర్ వర్క్సు సర్కిల్, హైదరాబాద్ వారి వద్దనుయున్నారు.
10. టెండరు షెడ్యూళ్ళు సకాలంలో చేరుటలో తపాలా నందు జరుగు ఆలస్యమునకు ఈ డిపార్టుమెంటు బాధ్యతవహించదు.

(సం) ఎం. వి. సుబ్బరామయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీరు /పి.హెచ్/
హైదరాబాద్ వాటర్ వర్క్సు సర్కిల్,
హైదరాబాద్, (ఆం. ప్ర.)

DIPR No. 324/C2/Advt/81

సాహిత్య మాస పత్రిక భారతి

మీరు చదివారా?

కర్నూలు జిల్లాలో 25 వేల ఎకరాలకు 'వారబంది' అమలుకు యత్నాలు

కర్నూలు, మార్చి 2:

కర్నూలు జిల్లా తుంగభద్ర ఆయకట్టులో 1981—82 ఖరీఫ్, రాబి పంటలకాలానికి గాను కొత్తగా దాదాపు 25 వేల ఎకరాల ఆయకట్టును వారబంది పద్ధతిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రాజెక్టు కమాండ్ ఏరియా పథకం నిర్వహణ అధికారి శ్రీ బి. రామారావు విలేకరులకు తెల్పారు.

"రాజోలిబండ మళ్లింపు పథకం కాలువకు సంబంధించిన 26 వ డిస్ట్రిబ్యూటరు క్రింద దాదాపు 8 వేలు, కర్నూలు— కడప కాల్వకు చెందిన దేవనూరు దగ్గర 14 వేల ఎన్. నాగులదిన్నె క్రింది 1100 ఎకరాలు, తుంగభద్ర ఎగువ కాలువక్రింద తాడిపత్రి దగ్గర వున్న 13 వ డిస్ట్రిబ్యూటరు క్రింది పుండే మొత్తం ఆయకట్టును నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

లలిత కళలలో మాస్టర్ డిగ్రీ కోర్సులు

కర్నూలు, మార్చి 2:

"శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో సాంఘిక, సాంస్కృతిక అవసరాలకు అనుగుణంగా భారతీయ సంస్కృతి, నృత్యం తదితర లలిత కళలతోపాటు, వివిధ కోర్సులలో ఆరో పంచవర్ష ప్రణాళికా కాలంలో మాస్టర్ డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టుతున్నామని కర్నూలు పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్ర విద్యార్థి యూనియన్‌కు ప్రారంభోత్సవము చేస్తూ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వి. రామశర్మ తెల్పారు.

నేడు ఉపన్యసించబడుతున్న సమావేశానికి ప్రయాణమవ కలిగించే విద్యను ప్రవేశపెట్టడానికి విశ్వ విద్యాలయాలు వాటి అనుబంధ శాఖాశాలలు కృషి చేయాలని ఆయన కోరారు.

"నేటి విద్యావిధానం కేవలం విశ్వవిద్యాలయాం పరిశోధనలకే పరిమితంగాకుండా ఇతర అభివృద్ధి, కార్యక్రమాలతోపాటు సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి కూడా పనికి వచ్చే విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు.

ప్రారంభంలో స్థానిక కేంద్ర అధికారి ప్రొఫెసరు శ్రీ ఎం. జి. కేశవమూర్తి స్వాగతం తెల్పారు.

విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీరవి కుమార్ రెడ్డి స్వాగతప్రసంగం సమర్పించారు.

విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ గోపాల్రెడ్డి వందన సమర్పణ చేశారు.

తరువాత శ్రీ రామశర్మ కర్నూలు పట్టణంలో పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రాన్ని నిర్మించడానికిగాను దాదాపు 400 ఎకరాల భూమిని తీసుకొనడానికి కేటాయించిన స్థలాన్ని చూశారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం వచ్చే సంవత్సరం, కడప, కర్నూలు, కావలిలో పి. జి. కేంద్రాలను స్థాపించడానికి నిర్ణయించినట్లు, అరవ ప్రణాళికలో దాదాపు ఒక కోటి రూపాయలు యు. జి. సి. కేటాయించినట్లు, శ్రీ రామశర్మ విలేకరులకు తెల్పారు.

కర్నూలు కేంద్రానికి రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి సంఘం రు. 3 లక్షలు కేటాయించినటు, ఇంకా రు. 2 లక్షలు విశ్వవిద్యాలయ నిధులు వున్నటు కూడా ఆయన చెప్పారు.

శ్రీ చెన్నకేశవ అంబేద్కర్ యువజనసంఘం కార్యవర్గం

కర్నూలులోని శ్రీ చెన్న కేశవ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ పి. మరియదాస్, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. నరసింగరావు, శ్రీ డబ్ల్యు. నరసింహులు, ప్రధాన కార్యదర్శి, శ్రీ వి. పుల్లయ్య సంయుక్త కార్యదర్శులు : శ్రీ డబ్ల్యు. నరసింగరావు, శ్రీ ఎ. శ్యామయ్య, కోశాధికారి శ్రీ ఎమ్. స్వామి, కార్యదర్శి : శ్రీ బి. నాగరాజు. సభ్యులు: శ్రీయుతులు ఆర్. కె. కుమారస్వామి, ఏస్. బాలస్వామి, వి. తిప్పన్న, ఎ. అయ్యన్న, వి. కృష్ణ కుమార్, జి. లక్ష్మీనారాయణ, పి. గోపాల్, ఎమ్. బోజన్న.

కల్యాణ దుర్గం బ్లాకులో ఒక రోజులో రు. 4 లక్షల బుణాలు మంజూరు

అనంతపురం, మార్చి 2:

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం బ్లాకుల అనంతగ్రామీణ బాంకువారు ఋణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డి. పి. ఎ. పి. ప్రాజెక్టు పాలనాధికారి శ్రీ సెలాస్టియన్ రాజ్ పర్యవేక్షణలో శ్రీ అనంతగ్రామీణ బాంకు డివిజనల్ మేనేజరు శ్రీ మోహన రావు, తదితర బాంకు అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాలకు చెందిన 98 మందికి ఒక రోజులోనే రు. 4 లక్షల ఋణాలను అక్కడికక్కడే మంజూరుచేశారు. బి. డి. వో. శ్రీ జి. కొండయ్య, సమితిఉద్యోగిని కృష్ణ వల్ల ఇది నెరవేరింది. నూతి మడుగు బ్రాంచి మేనేజరు శ్రీ మోహనరావు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ శాస్త్రి ఎలీ, మండినాయన పల్లి బ్రాంచి మేనేజరు శ్రీ రంగన్న, హీల్డు సూపర్ వైజరు శ్రీతిరుపతయ్య ఇంటుకు తోడ్పడ్డారు.

అనంతపురంలో అదాయం పన్ను ఉద్యోగుల ధర్నా

ఆదాయపు పన్ను ఉద్యోగుల సమస్యలపును పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని ఆదాయపు పన్ను ఉద్యోగులు ఈనెల 23నుండి 27వరకు అనంతపురంలోని ది. ఎ. సి. ఆఫీసు అవరణలో రిలే ధర్నా జరిపారు.

గీతాముందిరంలో నవగ్రహ ప్రతిష్ఠ

అనంతపురంలోని గీతాముందిరం అవరణలో శ్రీ బాల విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో వేదోక్తంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. శ్రీ బయనగారి నాగయ్య సెట్టి ఈ విగ్రహాలకు అయిన రు. 20 వేలువిరాళంగా ఇచ్చారు.

శ్రీ నాగయ్య ఆయన భార్య, ఆయన కుమారుడు శ్రీ పుల్లయ్య, ఆయన భార్య పూర్ణాపుతికి కర్రలుగా వ్యవహరించారు. దేవాలయాలు, వాటి ప్రాశస్త్యమును గురించి శ్రీ చెంచు సుబ్బయ్య, నవగ్రహాల విశిష్టతను గురించి చైతన్య స్వామివారు ప్రసంగించారు. భక్తులకు ప్రసాదాలు, భోజనాలు ఏర్పాటు చేశారు.

ఆర్ట్స్, క్రాఫ్ట్స్ టీచర్లు

అనంతపురం జిల్లా ఆర్ట్స్, క్రాఫ్ట్స్ ఉపాధ్యాయుల ప్రాంతీయ సమావేశం కళ్యాణదుర్గంలో ఇటీవల జరిగింది. శ్రీ టి. ఎన్. కర్త సమావేశానికి అధ్యక్షత వహించారు. సంఘంజిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఎ.మద్దులేటు మాట్లాడి అతిథులను పరిచయం చేశారు. సర్వశ్రీ జి. పేరయ్య, టి. సూర్యనారాయణ, జి. పి.వెంకటరెడ్డి, పి. లింగన్న, కె. గంగన్న ప్రసంగించారు.

సన్నాయి, తిక్కలకు దివాకర్ల నివాళులు

ప్రముఖకవులు తిక్కన, నన్నయ, పెద్దన్న సోమరాజు, శ్రీనాథుడు తెలుగుసాహిత్యానికి ఎనలేని సేవచేశారని డా. దివాకర్లవేంకటావధాని వివాళ్లర్పించారు. వారి సేవ తెలుగు ప్రజలకు వాఙ్మయంగా మిగిలిందన్నారు.

అనంతపురంలోని ఇంజనీరింగ్ కాలేజి సాంస్కృతికోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. కాలేజి ప్రిన్సిపాల్ డా. డి. జీవాలరావు శ్రీ వేంకటావధానిని సభికులకు పరిచయం చేశారు. ఆయనకు శాలువ కప్పిసత్కరించారు. సాంస్కృతిక సంఘాధ్యక్షుడు శ్రీ పి. నిరంజన్ సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. చెన్న కేశవులు వందన సమర్పణ చేశారు.

శివరాత్రి ఉత్సవాలు: రహదారులపై గట్టి పోలీసు బందోబస్తు

కర్నూలు, మార్చి 2:

కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, మహానంది యాగంటి, అహోబిలం క్షేత్రాలకు చూపే వేదరాత్రి ఉత్సవాలను దర్శించడానికి వచ్చే శివాది యాత్రికుల ప్రయాణ సౌకర్యం కోసం జిల్లాలోని ముఖ్య రహదారులపై ఎలాంటి దోపిడీ దొంగతనాలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారి శ్రీ జ్వరర్ జి.ఎస్ తెలియచేశారు.

బందోబస్తుగాను హోంగార్డుల పర్యటనను కూడా వినియోగిస్తున్నట్లు ఆయన తెల్పారు.

కర్నూలు జిల్లాలో ఒక్క రోజు 17 వేల మంది పరీక్షలు

కర్నూలు, మార్చి 2:

కర్నూలు జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఒక్క రోజు 17 వేల మంది విద్యార్థులు రాశారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజు 17 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 20 వరకు జరుగుతాయి. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు ముగుస్తాయి. పరీక్షలు జరుగుతున్న కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు జరుపుతున్నారు.

నంద్యాల మునిసిపాలిటీ టెండరు నోటీసు

నంద్యాల పురపాలక సిబ్బందికి ఈ దిగువ జనవరిలో దుస్తులు కుట్టుటకు సీలువేసిన టెండర్లు 12—3—81 తేదీ సాయంత్రం 4 గంటలవరకుతీసుకొనబడును మరియు ప్రత్యేకాధికారిచేగాని వారిచే అనుమతింపబడిన మరియు ఇతర అధికారిచేగాని స్వీకరించబడి అదేదినము సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. ధరావత్తు మొత్తము రూ. 100— మరియు టెండరుషెడ్యూలు ఒకటికి రూ.5 [వకరాలు] 12—3—81 తేదీనే మునిసిపల్ ఖజానాలో చెల్లించి టెండరుషెడ్యూలు పొంది వచ్చును.

ప్రజారోగ్య శాఖ మరియు తదితర సిబ్బందియొక్క కొలతలు తీసుకుని దుస్తులకు కావలసిన కొలతల మేరకు సరిపడు గుడ్డ కార్యాలయములో తీసుకునిలకిచ్చి కుట్టిన దుస్తులు పది దినములలో తిరిగి ఇవ్వవలసియుండును. కుట్టులో ఎట్టివంటి లోపము కనిపెట్టబడినను ఏవిధమైన అదనపు కూలి లేకుండా మరలా కుట్టి ఇవ్వవలయును. ఇతర వివరముల కొరకు ఈకార్యాలయపు పని చేయు వేళలయందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

ఒక్కొక్క గుడ్డకు కూలి, గుండీలతో సహా వేరుగా ఇవ్వవలయును.

1. ప్యాంటు 1కి.
2. బుషర్టులు.
3. నిక్కర్లు.
4. షర్టులు.
5. జాకెట్లు.

(సం) ఎ. రామచందర్,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు.

తేది 21.2.81. మునిసిపాలిటీ.

DIPR No. 510/C3/Advt-II/81

ఏజంట్లు కావలెను

ఈ క్రింది పూర్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
షోలాపూర్	షోలాపూర్
పెద్దపల్లి	కరీంనగర్
కోరట్ల	"
లక్సెట్టిపేట	అదిలాబాద్

మేనేజరు.

బహిరంగ వేలము

కాల పరిమితిగడిచినప్పటికీపొడిగించనిపద్దులు

1) బాలకృష్ణ సాప్ బ్రోకర్స్ 2 నరోజీనీ దేవీరోడ్డు, తిరుపతివారి తాలూకా కాల పరిమితి గడిచినప్పటికీ పొడిగించని పద్దులు సేలు కేటలాగులో నివరించిన ప్రకారం 8.9.79 నుండి 31.1.80 వరకుగల పద్దులను 9.3.81 తేదీ ఉదయం గం.10ల నుండి 2, నరోజినీదేవీరోడ్డు, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

2) శ్రీ భాగ్యలక్ష్మి అండ్ సాప్ బ్రోకర్స్ 9.3.138పార్లపేటి, తిరుపతి వారి తాలూకా కాల పరిమితిగడిచినప్పటికీ పొడిగించనిపద్దులు 19.6.79 నుండి 29.1.80వి వరకుగల 6 పద్దులు 9.3.81 మధ్యాహ్నం 2గంటల నుండి 9.3.138, పార్లపేటి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3) ఆశోక్ అండ్ కంపెనీ (Ashok) 5/19 ముత్యాలమ్మగుడిపేటి, శ్రీకాళహస్తి వారి తాలూకా కాల పరిమితి గడిచినప్పటికీ పొడిగించని పద్దులు 25.8.79 నుండి 29.12.79 వరకుగల పద్దులు 10.3.81వి ఉదయం గం. 10లనుండి 5/19ముత్యాలమ్మగుడిపేటి శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4) జి. బాబూలాల్ జైన్, సాప్ బ్రోకర్ 3/844నగరిపేటి శ్రీకాళహస్తి వారితాలూకా కాలపరిమితిగడిచినప్పటికీ పొడిగించనిపద్దులు సేలు కేటలాగులో నివరించిన ప్రకారం (1.11.78నుండి 29.9.79 తేదీవరకు) 12.3.81 దీఉదయం గం. 10ల నుండి 3/844 నగరిపేటి శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

5) శేట్ జహారజీ రకబ్‌చంద్‌లాల్‌కో సాప్ బ్రోకర్స్, చిన్న బజారు, నెల్లూరువారి తాలూకా కాల పరిమితి గడిచినప్పటికీ పొడిగించని పద్దు రామూపేటలో పన్ పన్ పేటలో, కోదండపేటి, నెల్లూరువారి తాలూకా 14.3.81వి ఉదయం గం. 10లనుండి చిన్నబజారు నెల్లూరులో బహిరంగంగా వేలము సరుపబడును.

గమనిక :— పై వేలములకు సంబంధించిన అసిములకు ఎట్టిఆక్షేపణలు ఉన్నను తగు నిదర్శనములు చూపిన వారి పద్దులు వేలమునుండి మినహాయించబడును.

టి. వి. రామకృష్ణారావు,
గవర్నమెంటు అఫ్ పూన్డ్ అక్కౌంటరు
11/268 సంతపేట, నెల్లూరు.

6వ అఖిల భారత సదస్సు, జమాత్-ఇ-ఇస్లామి హింద్ హైదరాబాదు

టెండరు నోటీసు

వాడీ—ఎ—హుదా, పబ్లిక్ షరీఫ్ రోడ్, హైదరాబాద్, హైటెక్ పద్దుమందిర స్థితిలో గల ఈ దిగువ సామగ్రి కొనుగోలుకు సీలువేసిన టెండర్లు 10—3—1981 వరకు కోరబడు చున్నవి.

1. 18 అడుగులంపొడుగుగల, వివిధ రకాలలో గల పరుగు బల్లలు [Casuarina Ballies] సుమార

అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం: అగ్రరాజ్యాలపై పి. వి. విమర్శ

వరంగల్, మార్చి 2 :— వరాయి దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదన్న సిద్ధాంతాన్ని కొన్ని అగ్రరాజ్యాలు భంగపరుస్తున్నవని విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆరోపించారు.

కాకతీయ విశ్వవిద్యాలయ చతుర్థ స్నాతకోత్సవ ప్రసంగం గావిస్తూ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలలో అసమానత, స్వార్థం, అల్పదృష్టిలోపిస్తున్నవని, సాంఘిక మార్పులు ఆర్థికాభివృద్ధి సాధించాల శక్తి వున్న దేశాలే లా వ్యవహరిస్తున్నవని విమర్శించారు.

అగ్రరాజ్యాల చేతులలో పేద, బలహీన దేశాలు పావులు కారాదని హెచ్చరించారు. వర్తమాన దేశాలకు సంపన్నదేశాల నుంచి సహాయం అందించడంలో ఐక్యరాజ్యసమితి లక్ష్యభంగం కలిగిస్తున్నదన్నారు. వర్తమాన దేశాలు పరస్పరం ఆధారపడడం పెంపొందాలని, ప్రపంచ శాంతికి ఇది దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ రంగంలో పరిస్థితులు సహకారం, సంఘర్షణలు, ఉద్రిక్తతలు సాగుతున్నవని తెలిపారు. వర్తమాన దేశాలు వినాశకర ఆయుధాల తయారీని విరమించాలని సూచించారు. వర్తమాన దేశాలకు శరణార్థులు లేని సహాయం అందజేయాలని కోరారు. సరళమైన మార్గాన అంతర్జాతీయ సహకారం పెంపొందాలని వర్తమాన దేశాలు కోరవలసి వుంటుందని వివరించారు. ప్రత్యేక ప్రాయ వ్యక్తీకరణ, దాని మార్గాలు సరళమైన విధంగా వుండడం ఫలితాలు అద్భుతంగా వుండగలవని, దేశచరిత్రలోనే అవి నూతనాధ్యాయం తెరువగలవని అన్నారు. విద్యావంతులు మేధావులు ఇందుకు బాగా కృషి చేయాలని కోరారు. ప్రజలెదుర్కొనే సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు గురించి ఆలోచించాలన్నారు.

ఉపాధ్యక్షులు శ్రీ జాఫర్ నిజాం తమ నివేదికలో ఏటా రు. 50 లక్షలు చొప్పున ఐదేండ్ల పాటు అభివృద్ధి గ్రాంటు మంజూరు చేయాలని కోరారు. క్రొత్త కోర్సుల ప్రారంభానికి గ్రాంటు సంఘం రు. 2నర కోట్లు కేటాయించాలని సూచించారు.

గవర్నరు శ్రీ అబ్రహం డిగ్రీలు ప్రదానం చేశారు.

స్నాతకోత్సవంలో 329 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు, 1215 మంది ఇతరులు డిగ్రీలు, డిప్లొమాలు పుచ్చుకున్నారు. వీరు గాక 35 గురు పిహెచ్. డి. పట్టా పొందారు. మరో 11 గురు ఎం. ఫిల్. డిగ్రీలు పొందారు. బంగారు పతకాలు 36 మందికి బహుకరించబడ్డాయి. వారిలో కుమారి రజితమాల, ఎన్. హనుమంతరావు అత్యంత ప్రతిభావంతులుగా గుర్తించబడ్డారు.

పి. వి. కి. డాక్టరేట్ ప్రదానం

కాకతీయ విశ్వవిద్యాలయం శ్రీ పి. వి. నరసింహారావుకు [డాక్టర్ ఆఫ్ లెటర్స్] డిగ్రీని ప్రసాదించింది. ఉపాధ్యక్షులు శ్రీజాఫర్ నిజాం ఆ పత్రం చదివారు. శ్రీ పి. వి. మంచిరచయిత, వక్త, బహుభాషావేత్త, జర్నలిస్టు, రాజనీతిజ్ఞత గల వ్యక్తి, పేదవారి అని వర్ణించారు.

వరంగల్ గ్రామం నుంచి న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్ వరకు ఆయనది దిగ్విజయయాత్రగా వర్ణిస్తూ ఇది ఆయనకే గాక రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా వరంగల్ వారి సన్మానం వంటిదని తెలిపారు.

గుజరాత్ ఉద్యమం: రాష్ట్ర, కేంద్ర సిబ్బంది మద్దతు

అహ్మదాబాద్, మార్చి 2: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమానికి కొత్త మద్దతు లభించింది. పంచాయితీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో ఒక వర్గం ఉద్యమానికి మద్దతుగా సోమవారంనాడు ముక్కుమ్మడి సెలవు తీసుకున్నారు.

ప్రభుత్వ సర్వీసుల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గుజరాత్ ఉద్యోగుల సమాఖ్య పిలుపుపై ఉద్యోగులు ఈ చర్య గైకొన్నారు. రిజర్వు బాంకులో సహా అనేక బాంకులు కూడా ఉద్యోగుల గైర్హాజరీవల్ల పనిచేయలేదు. కారణం తెలియలేదు గాని న్యాయవాదులు కూడా గైర్హాజరయినందున హైకోర్టు పనిచేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ శాఖా కార్యాలయాలు అనేకం వెలవెలబోయాయి.

ఖమ్మంజిల్లా గ్రామంలో సాయుధ దోపిడి: కాల్పుల్లో ఒకవ్యక్తి మృతి

హైదరాబాదు, మార్చి 2: ఖమ్మంజిల్లా, కొత్తపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి వి. నరసయ్య అనే వ్యక్తి గృహంపై పదిమందితో కూడిన దోపిడీ దొంగల ముఠా దాడిచేసింది. ఇంటిలోని వారిపై వారు కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి నగలూ, నగ్రా దోచుకున్నారు.

పొరుగున వున్న యస్. రామారావు అనే వ్యక్తి, ఈ గొడవకు వెలుపలికి రావడంతో అతనిపై దోపిడీ ముఠా కాల్పులు జరిపింది. అతను వెంటనే చనిపోయాడు. పొరుగున వున్న మరొక వ్యక్తిపై కూడా కాల్పులు జరిపారు. అతని తీవ్రత కు, చేరుకు తూటాగాయాలు తగిలాయి.

దోపిడీ ముఠా దాడిలో మొత్తం ఏడు గురు గాయపడ్డారు. పోలీస్ ఉన్నతాధికారులు ఆ గ్రామానికి బయల్దేరి వెళ్లారు.

ఆర్థికంగా వెనకబడ్డ లెజిస్లేటర్లు మరణిస్తే, కుటుంబాలకు సహాయం

హైదరాబాదు, మార్చి 2 శ్రీ టి. వెంకటప్పయ్య మృతికి సంతాప తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం రాష్ట్ర శాసనమండలి నేటికి వాయిదాపడింది.

శ్రీ వెంకటప్పయ్య (ఎం. ఎల్. సి.) గత శనివారం మరణించిన సంగతి పాటకులకు విదితమే. సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఆయన సేవలను కొనియాడారు.

శ్రీ వెంకటప్పయ్య ఆకస్మిక మరణం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఆయన అన్నిరంగాలలోనూ పనిచేసే ప్రజల కొంతో సేవ చేశారని, కార్మికరంగంలో కూడా పని చేసినట్లు తనకు తెలిసిందని ముఖ్యమంత్రి అన్నారు.

వ్యక్తిగత విషయాలు, సమస్యలపై ఆయన తన వద్ద కేనాడూ తేలేదని, ఖమ్మం జిల్లా పరిశ్రమల అభివృద్ధి విషయాలలోనూ తన నియోజకవర్గ సమస్యల పైనా మాత్రమే ఆయనతనతో చర్చించేవారంటూ, ముఖ్యమంత్రి శ్రద్ధాంజలి అర్పించారు.

ఆర్థికంగా వెనుకబడ్డ శాసనసభ్యులు గానీ, రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు గానీ అకస్మాత్తుగా మరణించే పక్షంలో వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ప్రకటించారు.

ఆతరువాత సభానాయకుడు శ్రీ సి. జగన్నాథరావు ఆ తీర్మానాన్ని బలపరుస్తూ, సభలో శ్రీ వెంకటప్పయ్య హుందాగా, ఆందరితో కలసి మెలసి వ్యవహరించేవారని, గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన హిందీలో ప్రసంగించిన తీరు చిర స్మరణీయమని జోహార్లు అర్పించారు.

అధికార పక్షానికి చెందిన వ్యక్తులున్నప్పటికీ శ్రీ వెంకటప్పయ్య ప్రజా సమస్యల విషయంలో తన అభిప్రాయాలను నికరాచ్చిగా, నిర్దుష్టంగా చెల్లడి చేసేవారని అనేక పత్రికలు, ఒడిదుడుకులకు తట్టుకుంటూ వ్యవసాయరంగంలోనేగాక రాజకీయరంగంలోనూ నిష్కళంకంగా పని చేసిన వ్యక్తని భారతీయ జనతాపార్టీ సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అన్నారు.

ఆయన కుటుంబాని సహాయపడాల ప్రభుత్వం భావించడం ముదావహమని శ్రీ యజ్ఞ నారాయణ పేర్కొన్నారు.

బూర్గంపాడులో గిరిజనాభివృద్ధికి ఆయన ఎనలేని సేవ చేశారని, ఆయన పౌరుడు, సహృదయుడని, ఆయన మరణించడం ఖమ్మం జిల్లాకే కాకుండా రాష్ట్రానికే తీరని లోటని కాంగ్రెస్ [ఐ] సభ్యుడు శ్రీ కె. వెంకటేశ్వర్లు అన్నారు.

ఏ పార్టీలో ఉన్నప్పటికీ శ్రీ వెంకటప్పయ్య ఏ విషయమైన నిష్పక్షపాతంగా నిర్దుష్టంగా చెప్పేవారని, కార్మిక సంక్షేమంకోసం పాటుపడ్డారని కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర అన్నారు.

అన్నిరంగాలపై అధ్యయనం చేస్తున్నప్పటికీ పార్టీకామిక్రమశిక్షణకు శ్రీ వెంకటప్పయ్యకు ప్రత్యేక శ్రద్ధ ఉండేదని, ఆయన నిగర్వి అనీ మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ ఎం హనుమంతరావు అన్నారు.

రాజకీయరంగంలో పెద్దమనిషిగా వ్యవహరించిన వ్యక్తని, ఆయన మరణం కేవలం ఒక జిల్లాకే కాకుండా రాష్ట్రం మొత్తానికి తీరని లోటని వ్యవసాయశాఖమంత్రి శ్రీనాదెండ్ల భాస్కరరావు అన్నారు.

రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో శ్రీ వెంకటప్పయ్య ప్రముఖ పాత్ర వహించారని, ఆయన పరిణతి చెందిన రాజకీయవేత్త అని, మితభాషి అని రవాణాశాఖమంత్రి శ్రీ కె. రోశయ్య జోహార్లు అర్పించారు.

ఏ పార్టీలో ఉన్నా నిర్మొగమాటంగా తన అభిప్రాయాలు వెల్లడి చేయగలిగిన వ్యక్తని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ కె. కోటేశ్వరరావు అన్నారు.

చైర్మన్ స్థానంలో ఆయన కూర్చుని వుందాగా ప్రవర్తించేవారని సూతన సభ్యులకు ఆయన మార్గదర్శకత్వం వహించేవారని కాంగ్రెస్ [ఐ] సభ్యురాలు శ్రీమతి సంతోషమ్మ అన్నారు.

అందరి అభిమానమూ చూరగొన్న వ్యక్తని, ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ [ఐ] సభ్యుడు శ్రీ చక్రపాణి అన్నారు.

ప్రభుత్వ లోపభూయిష్ఠ విధానాలను సవరిస్తూ, కార్యభారుడిగా రాణిస్తూ రాజకీయరంగంలో మచ్చలేనిదిగా వ్యవహరించిన వ్యక్తి శ్రీ వెంకటప్పయ్య అని భారతీయ జనతాపార్టీ సభ్యుడు శ్రీ డి. ఎస్. పి. రెడ్డి పేర్కొన్నారు.

వెట్టిచాకిరీకి సంబంధించిన డస్తావేజుల కోసం ఆయన ఇంటిని ప్రభుత్వం సోదా చేసినప్పటికీ నిందుకుండ లాగా చలించిన వ్యక్తని జాతీయవాది అని శ్రీ రెడ్డి అభివర్ణించారు.

హుందాతనం, నిష్పక్షపాత వైఖరి మూర్తీభవించిన వ్యక్తని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ ఎ. శ్యాంసుందరరావు అన్నారు.

శ్రీ వెంకటప్పయ్య నిజాయితీపరుడైన కార్యకర్త అని, త్యాగనిరతి కలిగినవాడని సభాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ షబ్బీర్ సభకు వాయిదా చేస్తూ అన్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మార్చి 2: హైదరాబాదు మార్కెట్లో పరిస్థితి ఈ విధంగా ఉన్నాయి:

బియ్యం క్వింటాలు:

సాంబారు(కొత్త) 1 పరకం	రు.	235.00
(పాత) 1పరకం	రు.	310.00

జొన్నలు—

పచ్చి	రు.	132.00
తెల్లని	రు.	185.00
మొక్కజొన్న	రు.	130.00
రాగులు	రు.	140.00
సజ్జలు	రు.	125.00
గోధుమలు బస్తా	రు.	235.00
కందులు	రు.	205.00
పెసలు	రు.	400.00
అనగలు	రు.	420.00
ఉలవలు	రు.	170.00
ఆముదాలు	రు.	295.00
మిర్చి మేలురకం	రు.	725.00
పొట్టిరకం	రు.	470.00
సమపుకొమ్ముపొట్టిరకం	రు.	285.00
పొడుగురకం	రు.	235.00
ఉల్లిపాయలు	రు.	50.00
వెంబడండు	రు.	600.00
పసుపుకొమ్ములు	రు.	530.00
బెల్లం [అవకాపల్లి]రకం	రు.	333.00
కూరగాయలు 10 కిలోల చొ		
హైస్పాంగంజీ—		
బెండకాయలు	రు.	12.50
వంకాయలు	రు.	18.00
టమాటోలు	రు.	8.50
పచ్చిమిర్చి	రు.	4.50
మీరాలాంపండి—		
అలగడ్డలు	రు.	20.00
టమాటోలు	రు.	11.00
బెండకాయలు	రు.	6.00
వంకాయలు	రు.	18.00
పచ్చిమిర్చి	రు.	10.00
పచ్చిమండి:—		
టమాటోలు	రు.	17.50
బెండకాయలు	రు.	6.50
వంకాయలు	రు.	17.00
పచ్చిమిర్చి	రు.	8.50
అరటిపళ్లు పచ్చని రకం	రు.	25.00
మోసంబి [100 పళ్లు]	రు.	16.00
నంత్రా [100 పళ్లు]	రు.	45.00
ఆపిల్స్ 100 కి మహారాజ	రు.	33.00
రాయల్ డెలిషియస్	రు.	85.00
	రు.	145.00

సాత్యల వ్యాపారి ఎందుకు వచ్చాడు?

అక్టోబరు 20, 1980 నాడు జోసఫ్-ఈజిప్టు దేశం వాడు.

ఫవుద్ అనే అతను ఢిల్లీకి వచ్చాడు. దేశ రాజధానిలో గొప్ప సేట ఒకదానిలో నివాసం ఏర్పరుచుకున్నాడు.

అతను మత్తుమందులు, దొంగ రవాణా వ్యాపారి అని అధికారులు పసిగట్టారు. ఖీ

ఇతను ఇక్కడికి జూలై 1980 లో ఒకసారి వచ్చాడు.

ఇతని వయసు 45 ఉంటుందిట.

ఇంగ్లీషు బాగా మాటాడుతాడు కాని ఇతని "అసలు వ్యాపారం" హత్యలు, అని అధికారులు అంటున్నారు.

అంటే, పెద్ద మొత్తాలు వసూలు చేసి ఎవరిని కావాలంటే వారిని చంపిస్తాడన్న మాట!

ఈ పనులు చెయ్యటానికి అతనిని అధికంగా వాడిన వారు అమెరికా 'మాఫియా' వారు. అమెరికాలో నేరం ఒక పెద్దపరిశ్రమ. పెద్ద ముఠాలు కొన్ని కలిసి 'మాఫియా' అనే పేరుతో పనిచేస్తూ ఉంటాయి. ఇందులో ఇటలీ ప్రాంతవువారు ఎక్కువగా ఉంటారని ప్రతీతి.

భారత ప్రభుత్వం వారు ఫవుద్‌ని దేశం వదిలి పొమ్మని చెప్పారు.

అతను 20—2—1981 నాడు వెళ్లిపోయాడు. అంటాడే ఫవుద్ అసలు భారత దేశానికి ఎందుకు వచ్చాడు? ఇంకా తెలియటం లేదు.

ఫతేనగర్‌లో బాల్కనీ కూలిన సంఘటన: త్వరలో నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 హైదరాబాద్ నగరంలోని ఫతేనగర్ కాలనీలో ఇటీవల గృహంలో బాల్కనీ కూలి పోయిన సంఘటనపై సీనియర్ అధికారి శ్రీ ఇ. వి. రామిరెడ్డి దర్యాప్తు చేస్తున్నారని, వారి నివేదిక ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోగా ప్రభుత్వానికి అందుతుందని, దానిని సభకు సమర్పించాలనుని, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ కంతేటి సత్యనారాయణరాజు సోమవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (బి.జె.పి) శ్రీ కె. సత్యనారాయణ (సి.పి.ఎం.) అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఆ సంఘటనలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి పరిహారం చెల్లించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. శ్రీ రామిరెడ్డి సభ్యుడుగాగల ఏక సభ్య సంఘం కోరిక మేరకు నియమించి, నివేదిక సమర్పించే గడువు పొడిగించినట్లు శ్రీ సత్యనారాయణరాజు పేర్కొన్నారు.

ఫతేనగర్ గృహ నిర్మాణ పథకం గురించి కొన్ని ఫిర్యాదులు వున్నాయని మంత్రి చెప్పారు. అక్కడ రోడ్లను పటిష్టం చేయడం జరుగుతోందని, ఇళ్లకు నేరుగా నీటి సరఫరాకు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

నగరంలోని విజయనగర్ కాలనీలో పిల్లల పార్కుకు, ఆటస్థలానికి కేటాయించిన భూమిని కొందరు సంఘ విద్రోహులు విక్రయించడానికి ప్రయత్నించిన విషయం వాస్తవమేనని శ్రీ ఎస్. నరసింహారెడ్డి [జనత] అడిగిన మరో ప్రశ్నకు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు బదులు చెప్పారు.

శ్రీ జాజా మొహిద్దీన్ అనే వ్యక్తి చట్టానికి విరుద్ధంగా జరిపిన నిర్మాణం విషయంలో గృహ నిర్మాణ మండలి కోర్టుకు వెళ్లి ఇంజంక్షన్ ఉత్తర్వులు పొందినట్లు మంత్రి చెప్పారు. దరిమిలా హైదరాబాద్ నగర పాలకసంఘం నుండి అనుమతి పొంది ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన మరో నల్గురు వ్యక్తులపై కూడా పిటిషన్లు దాఖలు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

భూమిపై హక్కు ధృవీకరించకుండా ఇళ్ల నిర్మాణానికి నగర పాలక సంఘం ఎలా అనుమతి ఇచ్చిందని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

అనుమతి ఇచ్చిన సందర్భంగా నగర పాలక సంస్థలో పని చేసే ఒక సెక్షన్ ఆఫీసరును సస్పెండ్ చేయడం జరిగిందని, టవున్ ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టర్‌ను బదిలీ చేసినట్లు శ్రీ సత్యనారాయణరాజు చెప్పారు.

రిజర్వేషన్ వ్యతిరేకులకు గుజరాత్ ప్రభుత్వ ప్రతిపాదనలు

అహ్మదాబాద్, మార్చి 2: రాష్ట్రంలో శాంతి భద్రతలను పునరుద్ధరించడంలో అన్ని వర్గాల ప్రజలు తమపాత్రను నిర్వహించాలని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ సోలంకి విజ్ఞప్తి చేశారు.

పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో సీట్ల రిజర్వేషన్ పై వైద్య విద్యార్థుల కోర్కెలను పరిష్కరించేందుకు తిరిగి సంప్రతింపులను కొనసాగించేందుకు తాము, తమ ప్రభుత్వమూ యిష్టపడుతున్నామే వున్నామని ఆయన అన్నారు. ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో స్పష్టంచేశారు.

రిజర్వేషన్‌లను వ్యతిరేకించే వారికి ప్రభుత్వం యివ్వజూపిన రాయితీలను ఆయన వివరించారు. ఉభయ పక్షాల మధ్య యిప్పుడు అభిప్రాయభేదాలు కనిపిస్తాయంకే తగ్గాయని, స్వల్పమైన ఈ అభిప్రాయభేదాలని కూడా చర్చల ద్వారా తొలగించాలని ప్రభుత్వం తలపెట్టిందని, గనుక శాంతి, సామరస్యాలు వాతావరణంలో యిందివరలో వదిలివేసిన సంప్రదింపులను కొనసాగిద్దామని శ్రీ సోలంకి వైద్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

వైద్య విద్యార్థులకు క్రింది రాయితీలను యివ్వజూపినట్లు ఆయన వెల్లడించారు.

1. తగిన వెనుకబడిన తరగతుల అభ్యర్థులు రానందున ఖాళీగావుండే సీట్లను ముందు సంవత్సరానికి క్యారీఆన్ చేసే పద్ధతిని రద్దు చేయడం, వెనుకబడిన తరగతులలో ఫలానా తరగతి విద్యార్థుల కని కేటాయించిన సీట్లను, ఆ తరగతి విద్యార్థులు రాకపోతే యితర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు బదలాయించే పద్ధతిని కూడా రద్దుచేయడం.

2. వెనుకబడిన తరగతి విద్యార్థులు రాకపోవడంవల్ల భర్తీకాని రిజర్వుడు సీట్లు జనరల్ సీట్లుగా మార్చబడుతాయి. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ సీట్లు కేటాయించడం జరుగుతుంది. ఈ ఏడాది యిలా 10 రిజర్వుడు సీట్లు జనరల్ సీట్లుగా మార్చబడినవి.

3. ఈ ఏడాది వెనుకబడిన తరగతి విద్యార్థులకు కేటాయించిన 7 రిజర్వుడు సీట్లు స్థానే ప్రతిభావంతులైన విద్యార్థులకు అదనపు సీట్లను ఏర్పాటు చేయడం.

4. ఈ ఏడాది 22 రిజిస్ట్రార్ పోస్టులలో 21 పోస్టులను ప్రతిభ ప్రాతిపదికగా భర్తీ చేయడం జరిగింది. ఒక్క రిజిస్ట్రార్ పోస్టు మాత్రము వెనుకబడిన తరగతి విద్యార్థికి కేటాయింపబడింది. అంటే వైద్య విద్యార్థులకు మాత్రము 22 రిజిస్ట్రార్ పోస్టులను ప్రతిభ ప్రాతిపదికగానే భర్తీ చేయాలని కోరుతున్నారు.

స్వల్పమైనవీ ఈ సమస్యపై కూడా బాధ్యతాయుతులైన వైద్య విద్యార్థుల ప్రతినిధులతో సంప్రతింపులు జరుపుతామని ముఖ్యమంత్రి శ్రీ సోలంకి చెప్పారు.

సిమెంట్ ఫ్యాక్టరీల సత్వర నిర్మాణం

హైదరాబాదు, మార్చి 2: రాష్ట్రంలో లైసెన్సులు పొందిన సిమెంట్ ఫ్యాక్టరీల సత్వరం నిర్మాణం జరగడానికి ప్రభుత్వం గట్టి చర్యలు గైకొంటున్నదని పరిశ్రమలశాఖామంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి సోమవారం ఉదయం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో తెలియజేశారు.

1980 లో రాష్ట్రంలో రోజుకు 200 టన్నుల ఉత్పాదన సామర్థ్యం గల అయిదు చిన్న సిమెంట్ ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు మంజూరు అయ్యాయని శ్రీ బి. రామసుబ్బారెడ్డి (ఇం.కాం.) అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు. ఈ ఫ్యాక్టరీల నిర్మాణం చురుకుగా సాగేందుకు యివాళ సాయంత్రం, ఫ్యాక్టరీల యాజమాన్యం, ఆంధ్రప్రదేశ్ సిరిశాఖాభివృద్ధి సంస్థ ప్రతినిధులతో చర్చలు ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో సిమెంట్ కొరత దృష్ట్యా, లైసెన్సులు వచ్చిన ఫ్యాక్టరీలు సత్వరం పూర్తి చేయవలసిన అవసరం వుందని మంత్రి అన్నారు.

కడప, రంగన్‌పూర్ (అసిఫాబాద్‌తాలూకా) నెల్లూరు (కరీంనగర్ జిల్లా) వామారింగూడెం (బాజూరునగర్) లలో కొత్తగా ఫ్యాక్టరీల స్థాపనకు 1980 లో ప్రయివేట్ వ్యక్తులకు లైసెన్సులు మంజూరయ్యాయని మంత్రి వివరించారు.

వెంటనే ఫ్యాక్టరీ నిర్మాణానికి యాజమాన్యం ముందుకు రానట్లయితే లైసెన్సులు రద్దు చేయగలమని, శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ) అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

అనంతపురం జిల్లా తాడిపత్రిలో సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపనకు 10 సిత్తవాడు లైసెన్సు చ్చినప్పటికీ, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని శ్రీ డి. వెంకటరెడ్డి (ఇం. కాం.) మంత్రి దృష్టికి తెచ్చారు.

అప్పిఫ్యాక్టరీల నిర్మాణం చురుకుగా సాగేట్టు చూచేందుకే సవరణం ఏర్పాటు చేశామని శ్రీ బాగారెడ్డి పేర్కొన్నారు.

సిమెంట్ పంపిణీలో అవకతవకలు తొలగించడానికి, రవాణాలకి కుంభకోణం జరగకుండా నివారించేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నదని, ప్రశ్నోత్తరాల అనంతరం, శ్రీమతి పుల్లు స్వరాజ్యం, శ్రీ ఎం. వోంకార్, శ్రీ ఎన్. రామసుబ్బారెడ్డి (సి. పి. ఎం.) సంయుక్తంగా ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ శ్రీ బాగారెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రానికి ఎక్కువ మొత్తం సిమెంట్ కేటాయింపు పొందేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా సాగడానికి, ప్రజల అవసరాలను తీర్చడానికి తగినంత సిమెంట్ కేటా సంపాదించ ప్రయత్నంలో వున్నట్లు మంత్రి వివరించారు.

ముగురు 4 రాష్ట్రాలలో పంటల బీమా పథకం

న్యూఢిల్లీ, మార్చి 2: జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రూపొందించిన ప్రయోగాత్మక పథకంక్రింద పంటల బీమాను ప్రవేశపెట్టేందుకు పలో నాలుగు రాష్ట్రాలు—యు. పి., రాజస్థాన్, హర్యానా, కర్ణాటక ఆలోచిస్తున్నాయని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ రావు బిరేంద్రసింగ్ లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతము ఈ పంట బీమా పథకాన్ని గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో అమలు జరుపుతున్నారు.

శ్రీ చంద్రజీత్ ప్రసాద్ వర్మ మరియు మహాదేవ మహతా, ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రకృతి విపత్తులకు గురయిన ప్రాంతాలలో మాత్రమే ఈ పథకం అమలు జరుపబడుతోందని, మధ్యరకం ప్రమాదమున్న ప్రాంతాలలో కూడా పంటల బీమా పథకాన్ని అమలు జరిపి చూస్తారని మంత్రి చెప్పారు.

ఈ పథకంక్రింద పంట పొదుపులు బీమా క్రింద కు రావని, బాంకులనుండి రైతులు తీసుకున్న బుణాలు మాత్రమే బీమా చేయబడినవని, రైతులకు నెల్లిగా నష్టమువస్తే ఆ మేరకు బుణాలను ఇన్సూరెన్సు కార్పొరేషన్ బాంకులకు చెల్లిస్తుందని శ్రీ రావు బిరేంద్రసింగ్ చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాలలో అమలులో వున్న పంటల బీమా పథకాలు భారత పరిస్థితులకు తగినవికావని, ఈ పథకాలలో సబ్సిడీలు పెద్దగా వుండటమే యిందుకు కారణమని ఆయన చెప్పారు.

బి.ఇడి. శిక్షణ పొందే టీచర్లకు జీతాలు: ప్రభుత్వ ఉత్తరువు

హైదరాబాదు, మార్చి 2 బి.ఇడి. కళాశాలల్లో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే పద్ధతిని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీ చేసింది శాసనమండలి సభ్యులు శ్రీ కొట్టారి కోటేశ్వరరావు, శ్రీ పి. భుజంగరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ ప్రతినిధులు చేసిన కృషి ఫలితంగా ఈ ఉత్తరువు జారీ అయిందన్నారు.

శిక్షణ పొందుతున్న అధ్యాపకుల పోనులను భారీగా ఉంచానే అంక్షలు విధించడం, సరైన పని కాదని, విద్యాబోధన కుంటుపడకుండా ఆ పోస్టులను కూడా భర్తీ చేసుకొనే అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

పండిత శిక్షణ పొందుతున్న రెండో గ్రేడు భాషా పండితులకు కూడా ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని విస్తరించ చేయాలని కోరారు.

శ్రీ వెంకటప్పయ్యకు అంత్యక్రియలు

కొత్తగూడెం, మార్చి 2 హైదరాబాద్‌లో శనివారంనాడు కాలధర్మం చెందిన శాసనమండలి సభ్యుడు శ్రీ తోటకూర వెంకటప్పయ్య భౌతిక కాయానికి ఆదివారం ఉదయం ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

ఖమ్మంజిల్లాలో వందలాది ప్రజలు పాల్గొన్నారు. శ్రీ వెంకటప్పయ్య పెద్ద కుమారుడు శ్రీ విజయచంద్ర శాస్త్రానుసారం అంత్యక్రియలు జరిపారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు : భక్త తిరియాల—శోభన 70 ప్రేమాభిషేకం—సుదర్శన్ 35, అంజలి సన్నాయి అప్పన్న — బాలాజీ. తోడు దొంగలు — సారథి 70, పెరడైజు కు ట్టాలు న్నారు జాగ్రత్త — మీరా. లేకోడి కూసింది— సుభాష్. శ్రీదేవి. ముగ్ధట్టు—అప్పర, బసంత్. పూరికి మొనగాడు—వెంకటేశ 70. పండంటి జీవితం—తారకరామా 35. పార్వతి పరమేశ్వరులు—సెలక్ట్. నా మొగుడు బ్రహ్మచారి— సంధ్య 70. ప్రేమ పిచ్చి — ప్రభాత్ 35. సర్దార్ పాపారాయుడు — సర్కిల్. ఆకలి రాజ్యం—శాంతి. ఆశా జ్యోతి — సంగం గజదొంగ— రామకృష్ణ 70. ఆంధ్ర మహిళ్లు కథ—కుమార్, రీగల్, ఆంజనేయ. కార్తీక దీపం—రాజేశ్వర్. ఆడవాళ్లూ మీకు జోహార్లు!!—శారద. గయ్యాళి గంగమ్మ—సాగర్. గోపాలరావుగారి అమ్మాయి—జగత్, సుధా. జగమొండి—నోవల్. కిలాడిక్రిష్ణుడు—అమర్. యమగోల—చిత్రాణి.

హిందీ : క్రాంతి—గోకుల్, వెంకటరమణ 70, స్కైలైన్, ఆశా, శ్రీరమణ 70, అంబ 70, శ్రీదేవి, నటరాజ. జానీదుష్మన్—సత్యం 70, ప్రశాంత్ 70. ఆజాద్—అల్కా. సీరాగాన్ సీరా దేశ్— మనోహర్. సాదిస్ సాదీకా—కల్పన. పత్థర్ అవుర్ పాయుర్—రామకృష్ణ 35. సన్యాసి— దిల్‌షాద్. హమ్‌రాజ—ప్రకాశ్. జేబీ జేబీ—అత. కసౌటీ—విక్రాంతి. మధుమతి— అ

గంటల పంచాంగం

1981 వ సం. మార్చి 3 మంగళవారం శ్రీ శుభకృద్నామ సంవత్సర ఫాల్గుణ మాసం శుద్ధదశమి రా. 9—53, ఉ. షా. వ. 3-48, వర్జ్యం సా. 7—43 నా 9—17 కు.

1981 వ సం. మార్చి 4 బుధవారం ఫాల్గుణ త్రయోదశి రా. 8—33, శ్రవణం వ. 3-18, వర్జ్యం సా. 7—6 ల 8-38 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
సరవర యాపాయమును తన మనంబునకును దా
నొరులకు నది సేయకువిడి
పరాయణము పరమ ధర్మవిధులెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్ నామ సం. మాఘ బహుళ ద్వాదశి
మంగళవారం

కేంద్ర బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వెంకటరామన్ మంచిబడ్జెట్ నే సమర్పించారన్న అభిప్రాయం అధికంగా వినపడుతోంది. ద్రవ్యోల్బణం అధికంగా ఉండటం చేత ఆదాయాల విలువ క్రమంగా పడిపోయి వేతనాలమీద ఆధారపడే వారి ఇబ్బందులు పెరుగుతూ వచ్చాయి. ఇటువంటి వారికి అందులోనూ కొంచెం అధికమయిన ఆదాయాలు కలవారికి కేంద్రబడ్జెట్ కొంత తెరిపిని ఇస్తోంది. మేధావి వర్గంగా పలువబడేవారూ, పాలక వర్గంలోని ఉన్నతోద్యోగులూ పృత్తుల లో మొత్తంమీద బాగా ఆర్జించే వారుగా పరిగణింపబడే వారూ ఈ స్థాయి లో సంపాదించేవారే కనుక వార్తా పత్రికలలో రాయితీల ప్రకటన కనిపించడం సహజం. ఏ సమాజంలోనయినా ఇటువంటివారి మీదనే అభివృద్ధి చాలావరకు ఆధారపడుతుందని అంటారు కాబట్టి కూడా ఈ ప్రకటన సహజం అనుకోవచ్చు.

లోటు దారిద్రవ్య విధానాన్ని తొలగించటం అసాధ్యం అవుతుందనటానికి ఈబడ్జెట్ మరొక నిదర్శనం. 1979-80 బడ్జెట్ లోటు 2687 కోట్ల రూపాయలు ఉన్నట్లు ఆర్థికసమీక్ష తెలిపింది. ఈ అంకె మరింత పెరుగుతుందనటంలో సందేహం లేదు. ద్రవ్యోల్బణం బాగా నే కొనసాగుతోంది. వస్తాయనుకున్న ఆదాయాలు కొన్ని రావు. రక్షణ కర్చులు పెరుగుతున్నాయి. వేతనాలు నయితం పెరిగి తీరుతాయి ఇదంతా లోటు విపరీతంగా వృద్ధికావటానికి తోడుపడుతుంది. అయినప్పటికీ, ప్రభుత్వం వారు సాహసించి పన్నుల వసూలుని అధికం చెయ్యకుండా ఆగిపోయారు. ఈబడ్జెటు లో క్రిస్టమస్ సుంకాలద్వారా రాబడి ఎక్కువ తీసుకొనటానికి ప్రయత్నం కనిపిస్తుంది. శ్రీ వెంకటరామన్ మోదుపుని ప్రోత్సాహించటానికి అంతగా చర్యలు తీసుకొనలేదని కొందరు అంటున్నారు. ప్రభుత్వం వారు ఆమోదించిన పెట్టుబడుల మీద వచ్చే ఆదాయం మీద పన్నులు తగ్గించాలని వారి అభిప్రాయం. ఇది సరయిన విమర్శే అనిపిస్తుంది. ఏది ఏమయినప్పటికీ, భారతదేశంలో ప్రభుత్వం భారం అధికం అని అంగీకరించక తప్పదు. వ్యక్తి స్వేచ్ఛలు తక్కువగా ఉండే సమాజాల సంగతి వేరు; కాని, బాగా సంపన్నమయిన పాశ్చాత్య దేశాలలోనే సంక్షేమ కార్యక్రమాల మీద వ్యయం తగ్గాలన్న కోరిక స్పష్టంగా వ్యక్తం అవుతోంది. ఎన్నో విధాలుగా వెనుకబడిఉన్న భారతదేశంలో ఉత్పత్తికి సాయపడని ప్రభుత్వ యంత్రాంగం కర్చు, అనుత్పాదకత చిహ్నాలుగా కనిపించే ప్రభుత్వరంగం సంస్థలు సామాన్య జనం మీద పెద్ద భారాన్నే మోపుతున్నాయి, అధిక సంఖ్యాకుల మౌనం గురించి కొందరు అనేమాటలు ఇక్కడ బాగా వర్తిస్తాయి. బడ్జెట్ లో న్యూస్‌ప్రింట్ మీద పడిన పదిహేనుశాతం సుంకం వార్తా పత్రికలవి దెబ్బతీస్తుంది. వేతనాల పెంపుకోసం ఎక్కువ అయిన అమ్మకం వెలలు మరింత అధికంకాకతప్పదు. దీనిఫలితంగా ఎన్నో వార్తాపత్రికలు మూతపడుతాయని ఊహించబడుతోంది.

శ్రీమతి గాంధి ఇం. కాం. కు నాయకులా, దేశానికా?

కటక్, (ఒరిస్సా) మార్చి 2: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కేంద్రం కాంగ్రెస్ (ఐ)కి నాయకురాలని భావిస్తున్నారో దేశానికి నాయకత్వం ఎవిశుద్ధిస్తున్నారో బోధ పడడం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నేడిక్కడ విమర్శించారు.

దీనివల్ల దేశానికి అత్యంత ప్రమాదం సంభవించ నున్నదని, అయిన ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రజాస్వామ్యం, మొదలైన విషయాలపై రిపబ్లిక్ యువసంఘం ఏర్పాటుచేసిన ప్రథమ రాష్ట్ర స్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలైన తర్వాత కూడా నల్లబజారు వ్యాపారులు రూ. 30 వేలకోట్ల రూపాయల నల్లధనం ఉందని, నల్లధనాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం తలపెట్టిన రేడకోబ్యాండ్ల పన్ని నల్లధనం జమ చేసినవారికి ప్రోత్సాహం లభించినట్లయిందని ఆయన అన్నారు.

ఏవో కొన్ని ప్రాంతాలలో తప్ప అభివృద్ధి జరుగలేదని, పేదవారు మరింత పేదవారు, ధనవంతులు మరింత ధనవంతులు అయినారని ఆయన విమర్శించారు.

నక్సలైట్ విప్లవకారులపై వారి కుటుంబ సభ్యులపై చేస్తున్న దాడి మానుకుంటే దేశానికి దుర్దినాలు సంప్రాప్తమవుతున్నట్లు భావింపవలసివస్తుందని, నిటనిటికి శ్రీమతి గాంధి జనతాపార్టీ రెండు సంవత్సరాల పరిపాలనను బాధ్యతగా పేర్కొనడం హాస్యాస్పదమని పేర్కొంటూ, స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు పరిపాలనజరుపని ప్రశ్నించారు. (హి. స.)

— ం —

కరాచీ, మార్చి 2 — కరాచీకి ఉత్తరంగా 100 మైళ్ల దూరంలోని జమ్‌షోరోలో ఒక ట్రక్కు డ్రైవరును పాత్య పశాదన్న ఆరోపణపై 11 మంది పోలీసులను అరెస్టు చేశారు. వివిధ్యత్వదర్శన.

మా ఊరిసమస్య

(ఈక్రింది "మా వూరి సమస్య" పేరిన వారందరికి ఒక వెల రోజులపాటు ఆంధ్రపత్రికలో వరుసగా ప్రచురించబడుతుంది. శీర్షికన్నిచ్చి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్లలో ఏదో ఒకటి వరుసగలము. ఈ సమస్య పోస్టుకార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను.)

ముప్పాళ్ళ

మావూరిలో గ్రంథాలయం లేదు.

సి. హెచ్. వెంకటరమణారెడ్డి, కెరసి. హెచ్. సీతారామరెడ్డి, ముప్పాళ్ళ, నత్తనపల్లి తాలూకా [గుంటూరు] — 522408

తాళ్ళకలవ

మావూరికి కరెంటు ఉంది కాని వీధి దీపాలు వెలగవు.

ఎ. పద్మనాభిరెడ్డి. తాళ్ళకలవ కురుమాపిండి పోస్టు, కదిరి తాలూకా [అనంతపురం]

మాదన్నపేట

ఇక్కడ మంచినీటి కొరత అధికంగా ఉంది.

ఎ. వెంకటేశ్వరులు, మాదన్నపేట, హనుమాజూబాద్, తాలూకా, వయా కమలాపురం [కరీంనగర్] 505102

హైదరాబాదు టి.వి

3-3-81 మంగళవారం

కలరిస్ డివిజన్ డాక్యుమెంటరి, ఆరోగ్యపాఠభాగ్యం, జానపద వినోదిని, కథా కాలక్షేపం వార్తాపరిశ్రమ, నూపుర్—మణిపూర్ విద్యార్థుల నృత్యప్రదర్శన.

చిత్తూరు జిల్లాలో పట్టు పరిశ్రమ

రాయలసీమ ప్రాంతము పట్టుపరిశ్రమకు కలుపివేత భూపటలము, వాతావరణము కల్గియున్నది. పల్లరీ తోట నాటిన తర్వాత పట్టు పరిశ్రమలోనే అనగా నాలుగు లేక నాలుగున్నర నెలలో పరిశ్రమకు పెంచడమ్మకు కావలసిన వారమంది పట్టుకారు. మధ్యకారు రైతులకు ఈ పరిశ్రమ చాల ఆకర్షణీయమైనది.

చిత్తూరు జిల్లాలోని పలమనేరు, పుంగనూరు, కుప్పం, మదనపల్లి, మరియు వాయిల్పాళ్లు తాలూకాలు పల్లరీ తోటల అభివృద్ధికి అనుకూలమైనవి. ఇప్పుడిప్పుడు చిత్తూరు, చంద్రగిరి, సత్యవేడు, పుత్తూరు, శ్రీకాళహస్తి తాలూకాలలో కూడా ఈ పరిశ్రమ అభివృద్ధిలోనికి వస్తున్నది.

1974—75లో పట్టుపురుగు గ్రుడ్లు ఉత్పత్తి చేయు కేంద్రము పలమనేరులో మాత్రము వుండేది. ఈ ఒక్క కేంద్రములో తయారు అగు గ్రుడ్లు రాష్ట్రంలోని పలువ అనుకూల ప్రాంత పథకము క్రింద రెండు పట్టుగ్రుడ్లు కేంద్రములకు 1976—77లో మదనపల్లి లోను, 77—80లో కుప్పంలో రెండు కేంద్రములు ఏర్పడినవి. 1979—80లో మరి రెండు కేంద్రములు ఏర్పడి 12 లక్షల గ్రుడ్లు ఉత్పత్తి చేయబడినవి. 1979లో పుంగనూరు, పీలేరులలో మరి రెండు కేంద్రములు స్థాపింపబడినవి. ఇవి రెండు షిఫ్టులలో పని చేయుచు ఉత్పత్తి ప్రారంభించినవి.

రైతులు పట్టుకాయలను అమ్ము అను పరిస్థితులలో గల కర్ణాటక రాష్ట్రమునకు వెళ్ళుచున్నారు. అది వారికి చాల ఖర్చు శ్రమతో కూడిన పని. ఎంతో ఖర్చుతో కూడిన పనిని నివారించుటకు అనావృష్టి ప్రాంతం క్రింద రెండు లింగ్ కేంద్రములను పలమనేరు, మదనపల్లి లలో స్థాపించబడుచున్నవి. కుప్పంలో మరియొక రీలింగ్ కేంద్రము స్థాపించుటకు నిర్ణయించబడినది.

గవర్నమెంటు సిల్క్‌ఫారమ్ నందు 135 మందికి ఉపకార వేతనము ఇచ్చి, 3 నెలల కాలము పట్టుపురుగుల పెంచకము మరియు పల్లరీ తోటల పెంచుటయందు శిక్షణ ఇవ్వబడినది. 179 మంది పారిశ్రామిక రైతులకు రీలింగు సౌకర్యము ఉచితంగా ఇవ్వబడినది.

వారంలో రైతులు అప్పుడప్పుడు తాలాపెట్టబడియున్నారు. కావున వారు పట్టుపురుగులను తమ ఇళ్లలోనే పెంచుచున్నారు. పట్టుపురుగులను పెంచుటకు ప్రత్యేకమైన గదులు అవసరము. కావున 13 రీలింగు గదులు నిర్మించబడినవి. వాటిలో నాలుగు రీలింగు యూనిట్‌గా మార్చబడినవి. దిగుమతి పెంటలవారి సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణలో పురుగు అను 2వ దశ వరకు పెంచి, రైతు అను సరఫరా చేయుచున్నారు. దీని వలన మొదటి దశలో పురుగులకు రోగములు రాకుండాను పంట నష్టపోకుండాను వుంటుంది.

1980 — 81లో ఇంకను రెండు కొత్తగా పట్టుపురుగు గ్రుడ్లు తయారు చేయు కేంద్రములను ఏర్పాటుచేయు, చిత్తూరులో స్థాపించుటకు నిర్ణయించడమైనది.

ఈ సంవత్సరము అదనముగా 4000 ఎకరముల పల్లరీతోటలను పట్టుటకు లక్ష్యముగా నిర్ణయించబడినది.

వాయిల్పాళ్లు, పలమనేరులో రెండు పట్టుపురుగులు గ్రుడ్లు విత్తనము గూడు తయారుచేయు కేంద్రములు వెంకొల్పుటకు పథకము తయారు చేయబడినవి.

1960—81లో 200మంది పట్టు పురుగుల పైకప్పులో, పల్లరీ తోటల పెంపు విధానములో శిక్షణ ఇవ్వటకు నిర్ణయించబడినవి.

పార్వతీపురంలో పట్టుపురుగు విత్తనము గ్రుడ్లు తయారుచేయు కేంద్రము స్థాపించవలెనని నిర్ణయించుకున్నారు. ఇక్కడ వాతావరణ పరిస్థితులు రేలింగుకు చాల అనుకూలముగా ఉన్నవి. ఈ స్కీమ్‌వలన రాయలసీమలోని పట్టు పురుగుల పెంచు వారికి స్వప్రయోజన పట్టు గ్రుడ్లు దొరకు. అవకాశముకలదు.

1980—81వ సంవత్సరములో స్వయం ఉపాధికల్పనా పథకము క్రింద పెట్టారు, ప్రకాశం మరియు చిత్తూరు జిల్లాల వారికి పట్టుపురుగులు పెంచుట, పల్లరీ తోటల పెంచుట మొదలగు విషయములందు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం 106200 రూపాయలు మంజూరు చేసియున్నది. ఈ పథకము సంవ 200 మందికి స్వయం ఉపాధి కల్పించబడినది.

— యస్. యస్. కుప్పరాజు

విజయవాడలో టెలివిజన్ రిలే కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 2: విజయవాడ, కటక్, వారణాసి, ముర్షిదాబాద్, మదురై, వనాజీ, అనన్‌పోర్ లలో టెలివిజన్ రిలే కేంద్రాలు నెలకొల్పుతారు.

అహ్మదాబాద్, బెంగుళూరు, త్రివేంద్రం, గౌహతిలో కొత్త టెలివిజన్ కేంద్రాల ఏర్పాటు జరుగుతుందని రేడియో సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సత్యనారాయణ శాఖ బడ్జెట్‌లో తెలుపబడింది.

రాయపూర్, మంజపర్‌పూర్, గుల్బర్గాలో టెలివిజన్ కార్యక్రమాల తయారీ కేంద్రాలు నెలకొల్పుతారు. జైపూర్, హైదరాబాదులో శాశ్వత టి. వి. స్టూడియోలు నెలకొల్పాలని తలపెట్టారు.

పరిచయం

బేబీ ఎన్. శ్యామల

శ్రీమతి కె. లలితవద్ద బేబీ ఎన్. శ్యామల మూడు సంవత్సరాల నుండి భరతనాట్యం కూచిపూడివద్దతి నాట్యంలో శిక్షణ పొందుతున్నది. తన ఆరవవిటనే నాట్యం నేర్చుకొనటం ప్రారంభించి యీ చిరంజీవి మధ్య తరగతి చదువుతున్నది. నాట్యంలో రాణుకు రావాలనీ, చిన్నమా పరీక్షలో ఉత్తీర్ణురాలై సొంతంగా నాట్య శిక్షణాలయం నిర్వహించాలనీ శ్యామల అభిలాష.

దేవుడికి పూజచేసి వాగేకన్న నాట్యం చేసిందట వాగనృత్యం చేసేప్పుడు శ్యామలకు ఆ అమ్మభారతి కలిగి పోయిగా ఉంటుందట. దశావతారాల నాట్యం చేసేప్పుడూ అంతేనట. 1978, 79, 80 సంవత్సరాలలో

కొంతకాలం మానేసినప్పుడు ఇంటి వరకూ తిల్లానాలతో రెండు రకాలలోనూ, స్వరజతి, దశావతారాలు మానసృత్యం, జేగడవర్ణం, తరంగాలు, కృష్ణశబ్దం, పూజానృత్యాలలో శిక్షణ పూర్తి అయింది. శ్రీమతి లలిత బృందంలో కలసి ప్రదర్శన లిస్తున్నది. తిల్లానాలలో మరికొన్ని రకాలలోనూ భావాకలదాం వంటి వాటిని ఆమె నేర్చుకొంటున్నది. వరదాగా నాట్యం నేర్చుకుంటున్నది. వదన విజయవాడలో జరిగిన పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటైన నాట్య పోటీలలో ఆమెకు రెండు సార్లు ప్రథమ బహుమతులూ, ఒకసారి ద్వితీయ బహుమతీ లభించాయి. నాట్యాభిరుచితోపాటు పట్టుదల కూడా యీ చిరంజీవి లో వ్యక్తమవుతుంది.

— వి. యస్. అనధాని



తెలుగు

కాకినాడ ఎరువుల కర్మాగారం రాదా?

ఆర్యా, గత 8 సంవత్సరములు నుండి ప్రయత్నం జరుగుతున్న ఇంతవరకూ వస్తుందో రాదో తెలియ నన్న అయోమయ స్థితిలో ఉన్న కాకినాడ ఎరువుల కర్మాగారం— ఆంధ్రుల దురదృష్టానికి నిదర్శనం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సాంకేతిక నిపుణులు, ఆర్థికవేత్తలు, పారిశ్రామిక ప్రముఖులు, అఖండమైన రాజకీయ నేతలు ఉన్నా అతి ప్రాముఖ్యమైన చైతన్యం ఆంధ్రులలో లోపించడం చేత, ఈ కర్మాగారాన్ని నిలుపుకోలేకపోతున్నాం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట షావాలెస్ కంపెనీ వారితోను, తరువాత బిర్లాతోను నిర్మాణం సాగించడానికి ప్రయత్నించారు. కాని ఏ కారణంవల్లనో ఇంతవరకూ సఫలత కాకపోయారు.

ఎంతో మందికి ఉపాధి కల్పించే ఈ కర్మాగారాన్ని నిజం చేయడానికి ప్రతి ఆంధ్రుని కర్తవ్యం దీనికొక ప్రభుత్వం— ప్రజల బ్యాంకు ఏదో తెలియపరచాలి— 12 కోట్ల రూపాయల మూలధనం లేక ఎరువుల కర్మాగారం జరవిడుచుకొంటే ఆంధ్రులు నగుబాట్లు కాక తప్పదు.

పంచాగ్నుల ఇప్పప్రసాద్, పందిళ్లపల్లి, (ప్రకాశం) 523 184.

బాధ్యత

ఆర్యా, వారు ఎలా బ్రతుకుతారు? ప్రభుత్వ ఉద్యోగం వారు దోపిడి దొంగలు గనూ, స్మగ్లర్లుగనూ మారాలనా? లేక వారి భార్యలను పడువు పృత్తికి పంపవలెననియా? జరుగుమంటూ ఈ విధముగా నచుకొనుచున్నదేమిటి? అని అపేదనతో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ముగ్గురు బెంచ్ అంటున్న ప్రభుత్వోద్యోగుల అర్జీలను విచారణ చేస్తూ ఇలాగ అన్నారు.

ఎవరికీ పైగతి పట్టకూడదని సభ్య ప్రపంచమంతా ఘోషిస్తూన్నది. ఈరోజున హిందూదేశంలో పరిస్థితి నీచంగా తయారైనది. పైవిధముగా హెచ్చరించకపోతే దేశము ఇంకా అధోగతిలకు అవుచున్నది. అన్ని రంగములలోనూ, దేశమునకు వెన్నెముక యైన రైతు పండించిన ధరల విషయముతో పాటు ప్రభుత్వము ఆ విధముగానే వ్యవహరిస్తూన్నది. అలా హెచ్చరించి పిలుపులో మంచి. మానవతా చక్షుందని అర్థం. పై మాటలకు చెవులు మూసుకున్నా, దేశ ఉన్నత న్యాయస్థానములోనైనా న్యాయ దృక్కోణము ఇంకా వెలుగుచున్నదని విరూపితమైనది. వ్యక్తి భద్రతకు, ఉద్యోగ భద్రతకు ఏ విధమైన ముప్పు వాటిల్లకుండుగాక!

దేశములో సామాన్యునికి సిరిసంపదలు, సుఖశాంతులు ఏనాడో కలుగనైనది. వాటిని వాహనాల చేసిన బాధ్యత పాలకులందరిపైన ఉన్నది.

శ్రీ ముత్తంగి శ్రీపాద, గన్నేరు కొయ్యపాడు, గౌరిదేవిపేట పట్ట ఆఫీసు, భద్రాచలం తాలూకా (ఖమ్మం).

మురమండకు జూనియర్ కళాశాల

ఆర్యా, మా మురమండ గ్రామంలో హైస్కూలు ఉంది. ఈ హైస్కూలులో 10వ తరగతి వరకు చదువుకొనుటకు విద్యార్థులు 4, 5 కి. మీ. దూరం నుండి వచ్చుచున్నారు కాని జూనియర్ కళాశాల లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుచున్నారు జూనియర్ కళాశాల కోసం 10 కి. మీ. దూరం పండుపేట వెళ్లవలసి వస్తుంది.

ఈలపర వీరరాఘవులు, వీరరాజు కుమారుడు, మురమండ, వయా కడియం, రాజమండ్రి తాలూకా (తూ. గో.) 533133.

సూచన

ఆర్యా, మొన్ననే డ్రాయింగ్ హయ్యర్ గ్రేడు పరీక్షలు పూర్తయ్యాయని. గత జిల్లాలో లోయరు గ్రేడు పరీక్షలు జరిగాయని. అన్ని సెంటర్లలోనూ ఈ పరీక్షలో పాల్గొనేవారి సంఖ్య అతి తక్కువగా ఉంటుంది. కొందరు వెళ్లి తమిళనాడు ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు వ్రాస్తున్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లాంటి పరీక్షల స్కూళ్లు విద్యార్థులు ఎందువలన ఉత్సాహం చూపలేదో పరిశీలించవలసి ఉన్నది. విద్యారంగాన్ని పలువిధాల సంస్కరిస్తున్న ఈ రోజులలో డ్రాయింగ్ పరీక్షల సంస్కరణలను కూడా చేయడం మంచిది.

1. డ్రాయింగ్ పరీక్షల పేపర్లను ఇంగ్లీషులో ఇస్తున్నారు. డ్రాయింగ్ పరీక్షలకు 7వ తరగతి చదివినవారు కూర్చోవడానికి అర్హత కలిగివున్నారు. జనరల్‌గా 7 నుండి 10 తరగతులవారే ఎక్కువగా ఉంటారు. మరి వారు ఇంగ్లీషులో ఉన్న పరీక్షా పత్రాలని అర్థం చేసుకోగలరా? డ్రాయింగ్ చేయడం రాకపోయినప్పటికీ డ్రాయింగ్ ప్రశ్నలు అర్థం చేసుకోలేక చాలమంది పెయిల్ అవుతున్నారనడంలో సందేహం లేదు. కనుక ప్రశ్నా పత్రాలను తెలుగు ఇవ్వాలని నా మనవి.

2. ఈ పరీక్షలు మొత్తము 8. ఏ ఒక్కదానిలో మార్కులు తగ్గినా మొత్తం పరీక్షలో ఫెయిలు అవడం జరుగుతున్నది. మళ్లీ సంవత్సరం మరల అన్ని పరీక్షలూ వ్రాయాలి. అప్పుడు ఇంకొక పరీక్షలో మార్కులు తగ్గాయనుకోండి. మరల ఫెయిలు చేస్తారు. అతనికి విస్తు హ, కనిరుత్సాహం మిగులుతాయి. డ్రాయింగుకు పరీక్షలలో వెళ్లడం విరమించుకొంటాడు. కనుక డ్రాయింగ్ పరీక్షలలో కూడా కంపార్టుమెంటల్ విధానం ప్రవేశపెట్టాలని నా సూచన.

3. ఈ ఎనిమిది సబ్జక్టులలోను రెండు మరీ టెక్నికల్‌వి. చిత్రకారులకు, డ్రాయింగు మాస్టారులకు ఆ జామెట్రి, పర్‌స్పెక్టివ్‌లలో ఏమాత్రమూ జ్ఞానం ఉండదు. కనుక వాటిని మినహాయించడం మంచిది. 4. వాటి బదులు లెటరింగ్, ఫిగర్ డ్రాయింగ్‌లను పెట్టడం అవసరం. చిత్రలేఖనంలో ఫిగర్ డ్రాయింగ్ అత్యంత ముఖ్యమైనది కదా. దానిని పరీక్షలలో లేకుండా చేయడం బాగాలేదు. కనుక ఈ రెండు సబ్జక్టులలో కలిపి మొత్తం 8 పరీక్షలను యథాతథంగా నిర్వహించవచ్చు.

ప్రధానమయిన ఈ సవరణలు చేయడం వలన మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డ్రాయింగ్ లోయరు, హైయ్యరు పరీక్షలు మరింత ప్రయోజనకరంగనూ, ఆమోదకరంగనూ ఉండి ఎక్కువమంది పాల్గొనడానికి ఉత్సాహాన్ని ఇవ్వవచ్చు. కనుక ఈ సూచనలను విద్యాశాఖాధ్యక్షులు స్టేట్ టెక్నికల్ బోర్డువారు పరిశీలిస్తారని ఆశిస్తున్నాను.

టి. వెంకట్రావ్, ప్రిన్సిపాల్, చిత్రకళా శిక్షణ కేంద్రం, మధు గార్డెన్స్, విజయవాడ—10.

విన్నపము

ఆర్యా, శ్రీశైలం బి. టి. బి. లో స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద రెండవ సంవత్సరం శిక్షణ పొందుచున్న విద్యార్థులంగు మాకు గత నవంబరునెల నుండి స్టైపండ్సు ఇవ్వక అనేక బాధలకు గురవుతున్నాము. దూర ప్రాంతాలనుండి శిక్షణకు వచ్చి శిక్షణ మొదలు పెట్టినప్పటి నుండి ప్రభుత్వ అధికారుల నుండి మాకు సకాలమునకు స్టైపండు అందక అనేక ఆర్థిక బాధలకు గురి అవుతున్నాము. ఎన్నోసార్లు మేము కర్నూలు వెల్ఫేర్ ఆఫీసులో ఈ విషయం సంప్రదించినప్పటికి అచ్చట అధికారులు ఎంతో నిర్లక్ష్యం చేయుచున్నారు. ఇట్టి పత్రికా ప్రకటనలు గతంలో ప్రకటించినప్పటికిని ప్రభుత్వ అధికారులు తగు చర్య తీసుకొనలేదు.

టి. భూపాల్, ఇతర స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీము డ్రాప్ట్‌మెన్ సివిల్ [2వ సం.] విద్యార్థులు, బి. టి. బి. శ్రీశైలం.

కోరిక

ఆర్యా, బీరంగి కొత్తకోటగ్రామం పాదనపల్లి తాలూకాలోని మేజర్ పంచాయితీ మంచి వాణిజ్య, వ్యవసాయక కేంద్రం. ఇక్కడి రైతాంగం పట్టాల పురుగు పెంచడం, టమోటో లాంటి వాణిజ్య పంటలను పండించడంలో ముందంజ వేశారు. కాని విచారించదగ విషయం ఎక్కువ రైతాంగ బదిరులు, ఇతర వయోజనులు నిరక్షరాస్యులు. ఈ కరువు పరిస్థితిలో ప్రభుత్వం వారికి ఆహారం పథకం క్రింద భవనాలను నిర్మించి విద్యా కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతున్నాను.

జి. షేక్‌బుడేన్, కేర్ ఎన్. మగ్దూం హౌస్సేన్, గిరిరావువీధి, మదనపల్లి (చిత్తూరు) 517325.

అవస

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డు అప్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌వారు తమ కర్తవ్య నిర్వహణలో చూపుతున్న నిర్లక్ష్యత విద్యార్థి లోకానికి ఎంతో కష్టనష్టాలను కలుగచేస్తుంది. గత నెల 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించిన ఇంగ్లీషు టైపురైటింగ్ పరీక్షలలో లోయరు గ్రేడు 3వ బ్యాచ్ రెండవ పేపరులో ఏబ్రైకి పైబడి అక్షర తేడా పేపర్స్ ఆర్డర్‌కాని వ్రాతలో యిచ్చియున్నారు. నిర్ణీత కాకాము 1—30 ని. అయితే ప్రశ్నాత్మపత్రము మీద 2 గం.లని వ్రాశారు. అయితే పరీక్షా కేంద్రాలలో కేవలము 1—30 ని. మాత్రమే యిచ్చి యున్నారు. ఇక లోయరు బదవ బ్యాచ్‌లో బోధపడని భాషలో పట్టభద్రులు సహితము చెప్పలేని 25 వాడుకలో తేలిమాటలకు స్పెల్లింగు తప్పులు యిచ్చియున్నారు. పోతే ఇంగ్లీషు హయ్యర్ గ్రేడు టైపురైటింగ్ 2వ బ్యాచ్ సెకండు పేపరు చదువు సక్యంగాని లిపితో యిచ్చడం జరిగింది. పై మూడు బ్యాచ్‌లలో ఎవ్వరికి అన్ని ప్రశ్నలు పూర్తి కాలేదు. రాయచంద్రపురం సెంటరులో అతి కష్టము మీద కేవలము మూడు ప్రశ్నలు మాత్రమే పూర్తి అయినవి. మిగతా బ్యాచ్‌లో పరీక్షా పత్రములతో ఈ మూడుబ్యాచ్‌ల పరీక్షా పత్రములను పోల్చి చూచినచో విస్పష్టముగా చాలా కష్టముగా నున్నట్లు బుజువగుతుంది. టైపులో పరిజ్ఞానం ఉన్నవారిచేత, అనుభవజ్ఞులైన వారి చేత ఈ పేపర్లు సెట్ చేయించిఉంటే బాగుండేది. అన్ని బ్యాచ్‌ల పేపర్లు ఒకే మాదిరిగా లేనందున బదరకు టైపు పరీక్ష 'అప్రమట్ట పరీక్షగా తయారు అయ్యింది. మెరిట్ ప్రసక్తి లేకుండా పోయింది. విద్యార్థులలో నిరుత్సాహం బయలుదేరింది. పై మూడు బ్యాచ్‌ల వార్కి మోడరేషన్ యిచ్చి న్యాయం చేయగలరని.

కణ్ణన్, డోర్ నెం. 13—1—14, వైఎస్‌రోడ్, రాజమండ్రిపురం—533255.

స్త్రీల సమస్యలు

ఆర్యా, స్వాతంత్ర్యంవచ్చి 34 ఏళ్లు అయినా మనదేశంలో స్త్రీకి స్వాతంత్ర్యం రాలేదు. దేశమను శ్రీమతి గాంధి 12 ఏళ్లు పరిపాలించినా స్త్రీ అభ్యుదయమునకు ఏ విధమైన చర్య తీసుకోలేదు. ఆమె కాలంలోనే స్త్రీలపై అత్యాచారాలు ఎక్కువయినాయి. రోజు ఎన్నో చోట్ల మానభంగాలు, అందులో ఆమె రక్షకభటులు సేవే ఎక్కువ. వాటిలో ఎన్నో బుజువు అయినాయి కూడా. బాగ్‌పట్‌లో మాయాత్యాగి అయితేనేమి, ఆంధ్రలో అమీజాబి, పనేలా వంటి స్త్రీలు ఎన్నో వేలమంది ఇలా అత్యాచారాలకు గురి అయినారు. స్త్రీలకు రక్షణ ఎప్పుడు ఉన్నది? స్త్రీలలో విజ్ఞానం, ధైర్యం పెరగాలంటే ప్రభుత్వం ఏమి చెయ్యాలని ఆలోచించుట లేదు.

ఇటువంటి పరిస్థితిలో ఇటీవల పేర్లు ఆసియా క్రీడల పేరుతో సుమారు 800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని చూసి నేను ఆశ్చర్యపోయాను. సిర్లిలో రోపాలినగరి పేరులో విలువైన వంతమంగల భవనాలకు 1500 రూ.ల కోట్ల ప్రజాధనం ఖర్చు చియుటకు ప్లాను చేస్తున్నారని చదివాక ఏమిటి దేశంలో కనీసం గ్రామాలలో త్రాగుటకు మంచినీరు, స్త్రీలకు మరుగుదొడ్లు, రోడ్లు, విద్యుచ్ఛక్తి కనీసం అనుపత్తి లేని ఎన్ని గ్రామాలు అభివృద్ధి పడతి, ఎక్కడో ప్రజలు పూహించని విలాసవంతమయిన పాటికై కృషి చేయడం వాటి వల్ల దేశమునకు ఏ విధమైన మనుష్యులు పరిష్కారం కాని పనికదా కొత్త సమస్యలు ఎన్నో ఆర్థికమైనవి వస్తాయి.

గుండాలక్ష్మి రత్నావతి, జి. యు. లో.కా. పట్టురాలు. నీరావారం, (వ.గో.)

కాలుష్యము

ఆర్యా, ఆంధ్ర దేశములో రెండవ పెద్ద పట్టణముగా నున్న విజయవాడ పురజనులకు ఉదయం లేచిన వెంటనే ఇళ్ల, బట్టలుకూడా సిమెంటు ధూళితో నిండిపోతున్నాయి. మరి మనిషి లోపలికి ఎంత పోవుచున్నదో ఆ ప్రజారోగ్య శాఖవారికి తెలియాలి గనుక ఇప్పటికైనా విజయవాడలోని సిమెంట్ ఫాక్టరీని దూరంగా తరలించడమో, లేదా ఆధునిక పద్ధతులు (విజయవాడ ధర్మల్ స్టేషన్‌లో ఉపయోగించిన విధముగా) ఉపయోగించి ధూళి వాతావరణములోనికి రాకుండునట్లు చేయుటకు అధికారులు, ప్రజా శ్రేయస్సు కోరేవారు గట్టిగా కృషి చేయవలెనని విన్నవము.

జగిత్యాల మోహనరావు, కొత్తపేట, విజయవాడ—1.

బొడ్డగండి పంచాయతి

ఆర్యా, బహుశా మన రాష్ట్రానికి చివరిగా ఉండటం వల్లనేమో, తూర్పు గోదావరి జిల్లాలోని అడ్డతీగల సమితి వారు బొడ్డగండి పంచాయితీపూర్తిగ నిర్లక్ష్యం చేశారు.

అడ్డతీగల సమితి మొత్తం మీద ఆదాయం ఎక్కువ వచ్చే పంచాయితీ బొడ్డగండి. ఇది మెయికబడిన గిరిజన గ్రామాలతో కూడిన పంచాయితీ.

ఈ రోజు వరకు ఈ పంచాయితీలో పనికి ఆహారం పథకం క్ర

మాజీవీడులో సర్దార్ పాపారాయుడు అర్ధ శతదినోత్సవం

మాజీవీడు, మార్చి 2 : మాజీవీడులో ప్రదర్శనంగా అర్ధశత దినోత్సవం జరుపుకొన్న మహత సర్దార్ పాపారాయుడు చిత్రానికి దక్కింది.

మొన్న జరిగిన అర్ధశత దినోత్సవ వేడుకలకు శ్రీ ఎస్. బి. ఆర్. డి. వరహాలరావు అధ్యక్షత వహించారు.

"ఒక చిత్రం విజయవంతం అయినా, విజయవంతం కాకపోయినా అది నీ ఒక్కరికీ వెందదు. అందరూ కలిసి చేసే కృషి ఇది! చిత్రం విజయవంతం అయినప్పుడు అందరి ప్రతిభా రాణిస్తుంది" అని దర్శకులు శ్రీ దాసరి నారాయణరావు అన్నారు. దాసరి నారాయణరావు ఒకవ్యక్తికాదు! మహాశక్తి! అని శ్రీ అల్లరామలింగయ్య అభివర్ణించారు.

ఈ వేడుకలలో శ్రీ దాసరితోపాటు, నిర్మాత శ్రీ క్రాంతికుమార్, శ్రీ రావు గోపాలరావు, రచయిత రాజశ్రీ, శాంతి కృష్ణ అధినేతలు శ్రీ కేశవరావు, శ్రీ జి. అరవిందగిరిరావు, శ్రీ పి. సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ప్రముఖ రచయిత, నిర్మాత శ్రీ ఎమ్మెస్ రెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ విద్యుత్కుమార్ అప్పారావు మెమెంటోలను బహూకరించారు.

శ్రీ వేణుగాన్ థియేటర్ అధినేతలను ముఖ్య అతిథులను మాజీవ పట్టుపగ్రిలతో సత్కరించారు.

శ్రీ కాట్రగడ్డ నరసయ్య వందన సమర్పణ చేశారు.

తెలుగుటాకీ స్వర్ణోత్సవాలు

విజయవాడ, మార్చి 2 : ఇక్కడ జరుగుతున్న పారిశ్రామిక వ్యాపారాంశక ప్రదర్శనలో తెలుగు టాకీ స్వర్ణోత్సవాలు శనివారం నాడు ప్రారంభమైనాయి.

ఈ సందర్భంగా పోస్టర్లు సర్వశ్రీ అల్లరామలింగయ్య, పద్మనాభం, మాదన్ ప్రసాద్‌కు సన్మానం జరిగింది. తెలుగు సినిమా పరిశ్రమకు జీవంపోసిన మహాధురంధరులను వక్తలు ప్రస్తుతించారు. సభకు శ్రీ పి.దత్ అధ్యక్షతవహించారు. శ్రీ కాట్రగడ్డ నరసయ్య, శ్రీ ఈడ్పగంటి లక్ష్మణరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ వరసింహారావు వందన సమర్పణ చేశారు.

వార్షికోత్సవాలు

విజయవాడ, మార్చి 2 : శ్రీ విద్యా మందిరం ప్రధానోపాధ్యాయుడు, పేరిశెట్టి వార్షికోత్సవాలు ఇక్కడ జరిగాయి. శ్రీ ఎం.కె. గుప్త, పతకాలప్రదాన చేశారు. శ్రీపుచ్చు పూర్ణానందం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ భాగయ్య కూడా మాట్లాడారు. రెండవ రోజున శ్రీమతి పద్మావతి మంగళ అతిథిగా పాల్గొన్నారు. శ్రీ టి.పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు.

తమిళనాడులో

24 వేల మంది పార్ట్‌టైమ్ గ్రామాధికారులకు స్వస్తి

మద్రాసు, మార్చి 2 : 24వేల పార్ట్ టైమ్ గ్రామాధికారుల ఉద్యోగాలను రద్దు చేయడానికి ఉద్దేశించిన బిల్లును తమిళనాడు శాసనసభ నిన్న ఆమోదించింది.

పక్షపరిపోరం మొత్తాన్ని పెంచాలన్న తమ సూచనను ప్రభుత్వం మొండిగా తిరస్కరించినందుకు నిరసనగా డి.ఎం.కె., కాంగ్రెస్ (ఐ) సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

పార్ట్ టైమ్ గ్రామాధికారుల పద్ధతిని రద్దు చేస్తూ పూర్తి కాలం పని చేసే గ్రామాధికారుల పద్ధతిని ప్రవేశపెట్టడం కోసం ఇంతకు ముందు జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానే వచ్చిన బిల్లును రెవెన్యూమంత్రి శ్రీ ఎస్. డి. సోమసుందరం ప్రతిపాదించిన సవరణతో సభినారు మూజువాణి వోటుద్వారా ఆమోదించారు. ఉద్యోగాలు కోల్పోయిన పార్ట్ టైమ్ గ్రామాధికారులకు వారి సర్వీస్‌లో ప్రతి సంవత్సరానికి 15 రోజుల వేతనం పక్షపరిహారంగా ఇవ్వాలని రెవెన్యూమంత్రి తమ సవరణలో పేర్కొన్నారు.

స్పిరిట్ కుంభకోణం: జిల్లాలకు డి. ఎం. కె. ఆందోళన విస్తరణ

స్పిరిట్ కుంభకోణం గురించి దర్యాప్తు జరపడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నియామకానికి వ్యతిరేకంగా ఆందోళనను రేపటినుంచి జిల్లాలకు విస్తరింపజేయగలమని డి.ఎం.కె. అధ్యక్షుడు శ్రీ ఎం.కరుణానిధి నేడుపత్రికలవారికి చెప్పారు.

న్యాయమూర్తికైలాసం నియామకం పై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రకటనను తమ పార్టీ కార్యకర్తలు తగుంబెడతారని ఆయన తెలిపారు.

శుక్రవారంనాడు విజయవాడ సాయుధ పోలీసు బలగాల వార్షికోత్సవంలో జెండాను స్వీకరిస్తున్న డి. జి. పి. శ్రీ ఎం. వి. వారాయణరావు, డి. ఐ. జి. శ్రీ డి. వి. ఎస్. ఎస్. రామకృష్ణరావు, జిల్లా ఎస్. పి. శ్రీ యుగదన్‌లను కూడా చిత్రంలో చూడవచ్చు.

పొన్నూరు ప్రాంతంలో

అకుతోటలకు తెగుళ్ళు

పొన్నూరు, మార్చి 2 : గుంటూరు జిల్లా పొన్నూరు పరిసర ప్రాంతాల్లో దాదాపు 1000 ఎకరాలలో విస్తరించియున్న తమలపాకు తోటలకు తెగుళ్ళు వ్యాపించటంచేత ఆకు తోటల పెంపకదారులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఆకు తోటలకు వ్యాపించిన తెగుళ్ళ వల్ల ఆకులు ఎర్రబారి మడతలు పడటం, కాడ వాడి వండిపోవటం, వేళ్ళు కుళ్ళిపోవటం లాంటి లక్షణాలు కలిగియున్నట్లు ఆకుతోటల పోషకదారులు తెలియజేస్తున్నారు.

పొన్నూరుకు సమీపంలోని చింతలపూడి, ములుకుదురు, మామవరం, నిడుబ్రోలు గ్రామాల్లోని తమలపాకు తోటలకు ఈ విధమైన తెగుళ్ళు ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తున్నాయి. ఈ తెగుళ్ళ ప్రారంభానికి ముందుగా ఆకులు ఎర్రబారటము, మడతలు పడటం కొద్దిరోజుల తర్వాత అంచెంచెలుగా తోటల మొత్తానికి పాకుతున్నట్లు రైతాంగము వత్రికిలపారికి వివరించారు. గత సంవత్సరము కూడా ఇదే కాలములో ఇటువంటి తెగుళ్ళు తోటలకు వ్యాపించటమువల్ల రైతాంగమునకు తీరని నష్టాన్ని కలుగజేశాయి. అయితే ఇప్పుడు వ్యాపిస్తున్న తెగుళ్ళు మాత్రము రెండు మూడు సంవత్సరాల వయస్సుగల ముదురుతోటలకే వ్యాపించటము జరుగుతోంది.

తెగుళ్ళ నివారణకు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆకోళ్ల పేరుకు భూమిలో సరిగా మార్చివేసి తిరిగి తమలపాకు తోటలను ప్రవేశ పెట్టవచ్చుటకి తెగుళ్ళు వ్యాపిస్తున్నాయని రైతులు తెలుపుచున్నారు. చింతలపూడి, మామవరం, ములుకుదురు గ్రామాల్లో దాదాపు నాల్గువందల ఎకరాలలో తెగుళ్ళు వ్యాపించటంచేత భూములనుండి తోటలను తొలగించినట్లు తెలియజేశారు. రెండు దశాబ్దాలనుండి పొన్నూరు ప్రాంతం తమల పాకుల వాణిజ్య కేంద్రంగా పేరొందింది. ఇక్కడనుండి సీజన్ కాలములో దేశవ్యాప్తంగా రోజుకు రెండువుక్కల రూపాయల మేరకు ఆకుల ఎగుమతి జరుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సిండికేట్ బ్యాంకు తమ శాఖను ఇటీవల ములుకుదురులో ప్రారంభించారు. ఆకుతోటల పోషణకుగాను భూమియందు కాడనూటిన కాడనుండి ఆకుకోసేవరకు ఎకరానికి పదివేల రూపాయలవరకు ప్రతి రైతు వెచ్చించటము జరుగుతుంది. ఈ ప్రాంతంలో విస్తరించియున్న ఆకు తోటలనే జీవనోపాధిగా చేసుకొని పదివేలమంది శ్రామిక జనుల జీవితం గడుపుచున్నారు.

ఆకుతోటలకు వ్యాపిస్తున్న తెగుళ్లను ముందుగా కనుగొని వాటిని నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకొనుటకు వీలుగా ఈ ప్రాంతంలో పరిశోధనా కేంద్రమును నెలకొల్పాలని ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కొన్ని సంవత్సరాలనుండి తమలపాకు పోషకదారులు కోరుచున్నారు. అంటే వీరి యెడల ప్రభుత్వం కొంత ఉదాసీన వైఖరిని వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ సైనికులకు శ్రీలంకలో వినోద సదుపాయాల వార్త ఖండన

మద్రాసు, మార్చి 2: డిగోగార్షియా లోని అమెరికన్ వైమానిక, నౌకా దళ సిబ్బందికి శ్రీలంక ప్రభుత్వం వినోద సదుపాయాలను సమకూరుస్తున్నట్లు వచ్చిన వార్తలను శ్రీలంక వైమానిక దళం ప్రధానాధికారి శ్రీ డబ్ల్యు. డి. హెచ్.ఎస్. పబ్ల్యూ. గుణతిలక్ నేడు ఖండించారు.

ఎయిర్ వైస్ మార్షల్ గుణతిలక్ మీనంబాకం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆ వార్తల్లో నిజం లేదన్నారు.

ఢిల్లీలో తాను భారత్ వైమానిక దళాధిపతితో చర్చలు జరిపానని, భారత్‌లోని వివిధ వైమానిక శిక్షణ సంస్థలలో శ్రీలంక అధ్యక్షుల సీట్ల సంఖ్యను 30 నుంచి 50 కి పెంచవలసిందిగా తాము కోరనని ఆయన చెప్పారు. 1982 నాటికి తమ వైమానిక దళాన్ని ఆధునికం చేయాలను కొంటున్నామని, కొస్తా గస్తీ విమానదళాన్ని ఏర్పాటు చేయదలచామని ఆయన తెలిపారు.

బరౌనీ ఎరువుల సంస్థ కొత్త రికార్డు

బరౌనీ, మార్చి 2

హిందూస్థాన్ ఎరువుల సంస్థ బరౌనీ విభాగం గత వారం సుమారు 18 వేలటన్నుల యూరియా ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించింది.

కర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ సీతారాం పాండే ఈ విషయం తెలియచేస్తూ, కర్మాగారం ఇంత వరకూ నాలుగు లక్షల 25 వేల టన్నుల యూరియాను ఉత్పత్తి చేసిందని, దీని విలువ 85 కోట్ల రూపాయలని, కర్మాగారాన్ని 92 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారని చెప్పారు. (హి. స.)

చిత్ర నిర్మాణంలో ఉత్తమ ధ్యేయం: శ్రీ విశ్వనాథ్ వివరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మార్చి 2 : తాను ఏ ఒక్క మతాన్నో, కులాన్నో దృష్టిలో పెట్టుకొని సినిమాలు తీయడం లేదని సుప్రసిద్ధ దర్శకుడు శ్రీ కె. విశ్వనాథ్ స్పష్టం చేశారు. చిత్రాల ద్వారా మన సంస్కృతీ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పాలన్నదే తన తపన అని ఆయన పేర్కొన్నారు.

గుంటూరు ఫిల్మ్ ఫాన్స్ అసోసియేషన్, చంద్రమోహన్ ఫాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌లనుంచి అధ్యక్షులు గత నెల 22వ తేదీన గుంటూరు హోటల్ సుదర్శన్‌లో ఏర్పాటైన 'సప్తపది' చిత్ర యూనిట్ అభినందన సభలో శ్రీ విశ్వనాథ్ మాట్లాడారు. తన చిత్రం షూటింగ్ జరుగుతున్న సమయంలో దేవాలయాన్ని, అక్కడి పరిసర వాతావరణాన్ని ఆయన ప్రశంసించారు. సప్తపది పటేటట సాంకేతిక వర్గాన్ని పేరుపేరున శ్రీ విశ్వనాథ్ సభకు పరిచయం చేశారు. శ్రీ జె. వి. సోమయాజులు తమ ప్రసంగంలో 'శంకరాభరణం' తరువాతలాగానే ఎన్ని చిత్రాలలో నటించినప్పటికీ 'శంకరాభరణం శంకరశాస్త్రి' గానే తనకి గుర్తింపు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. శ్రీ విశ్వనాథ్ తనలోని నటుడిని చెక్కిన శిల్పిగా ఆయన అభివర్ణించారు. భారత ప్రభుత్వం పద్మభూషణ్ లేక పద్మశ్రీ బిరుదాన్ని శ్రీ సోమయాజులుకు ఇవ్వాలంటూ ఫిల్మ్‌ఫాన్స్ అధ్యక్షులు శ్రీ సుద్ది సుబ్బారావు చేసిన సూచనకు శ్రీ సోమయాజులు సమాధానం చెబుతూ, ప్రేక్షకలోకం తన పై కురిపిస్తున్న ఆదరాభిమానాలే కంటే బిరుదులు గొప్ప కానవి అన్నారు.

నటుడు శ్రీ సిద్ధి రంగారావు మాట్లాడుతూ, తాను రెండువందలపాతికి పైగా చిత్రాలలో నటించానని అందువల్ల ప్రేక్షకులకు తాను కొత్తగా చెప్పబోయేది ఏదీ లేదని అన్నారు. కార్యక్రమానికి ఫిల్మ్‌ఫాన్స్ అధ్యక్షులు శ్రీ సుద్ది వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. గుంటూరు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ విశ్వనాథ్ యాపిట్‌లోని క్రమశిక్షణకు సు ముగ్ధుడయినట్లు ఆయన చెప్పారు. ఫిల్మ్ ఫాన్స్ వ్యవస్థాపకులు శ్రీ ఎం. ఎస్. ఆర్. ప్రసాదరావు, శ్రీ విశ్వనాథ్‌ను శ్రీ గూడవల్లి రామబ్రహ్మం, శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీ అదుర్తి సుబ్బారావుల కోవకు చెందిన దర్శకుడని అన్నారు. శ్రీ సోమయాజులు తెలుగు తెరకు మరో నాగయ్యగా ఆయన ప్రకటించారు. తన చిత్రాలద్వారా శ్రీ చంద్రమోహన్ పేరిని నటనకి మంచి గుర్తింపును తీసుకు వచ్చినందుకు శ్రీ విశ్వనాథ్‌కు చంద్రమోహన్ ఫాన్స్ అధ్యక్షులు శ్రీ రంగావు కృతజ్ఞతలు తెలిపారు.

'సప్తపది' నిర్మాత శ్రీ బి. బుచ్చిరెడ్డి, మాతన నాయకులు శ్రీ నిరీక్ష, శ్రీ రవికాంత్, మాతన నాయకి కుమారి సలిత, నటీనటులు శ్రీమతి జాజికి, కుమారి వాణి, కుమారి జయమాలాదేవి, కుమారి శివపార్వతి, నృత్య దర్శకుడు శ్రీ శేషు, కళాదర్శకుడు శ్రీ తోట సహాయ దర్శకుడు శ్రీ విజయ్ ఛాయాగ్రాహకుడు శ్రీ మూర్తిలు కూడా ప్రసంగించారు.

మంత్రి నాదెండ్ల ప్రకటన

రైతుల నుంచి 48 శాతం వర్జీనియా పొగాకు విక్రయం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మార్చి 2 : ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయిన 95 వేల టన్నుల వర్జీనియా పొగాకులో 48 శాతం రైతుల నుంచి విక్రయింపబడిందనీ రేపటికి మరి 2 శాతం అమ్ముడుపోతుందని ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పర్యటించి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు నిన్న రాత్రి ఇక్కడ విలేకరి ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు. నిరుడు క్వింటాలుకు 950 రూపాయల ధర ఉండగా ఈసారి 1100 నుంచి 1350 వరకూ వ్యాపారులు ధర పెంచినట్లు ఆయన తెలిపారు. ప్రకాశం జిల్లాలోని ఒక్క కేంద్రంలో మాత్రం ధర సరిగా లేదన్నారు.

వచ్చే సోమవారం నుంచి భారత పత్తి సంస్థ సువిన్ పత్తిని నుంచి ధరకు కొనుగోలు చేయబోతోందనీ ఇంకా రైతుల వద్ద మిగిలియున్న వరలక్ష్మి రకం పత్తిని కూడా వత్తిసంస్థ ఖరీదు చేస్తుందనీ ఆయన తెల్పారు. రైతులు సువిన్ క్వింటాలుకు 950 రూపాయల ధరను రైతులు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ జి.రామారాయుడు వరుసగా నాల్గవసారి నిన్న ఎన్నుకోబడ్డారు.

మంజూరయి కూడా చేతికందని బుణాలు

చీరాల, మార్చి 2 :

ఇక్కడకు సమీపంలోని చిన గంజాంలో చెందిన గ్రామీణ వృత్తి పనివారలను, తుపాను బాధితులకు అందిన రుణ సహాయం మంజూరయినా ఇంకా వృత్తి పని వారికి అందలేదని తెలియవచ్చింది. 79 తుపాను అనంతరం సహాయ కార్యక్రమాల క్రింద చేతి వృత్తిదారులకు 53 మంది అర్హులు పెట్టుకోగా, 17 మంది కుట్టు పనివారికి రుణ సహాయం మంజూరు కాబడిందని, ఇంటెగ్రేటెడ్ రూరల్ వికాసం క్రింద, ఎస్.ఎస్.డి.ఎ. క్రింద సబ్సిడీ, మంజూరు కాబడి సంవత్సరం కావస్తున్నా మార్జిన్ మనీ కట్టినా, ఇంత వరకు స్టేట్ బ్యాంక్ నుండి రుణం మంజూరు కాలేదని, బ్యాంకి చుట్టు తిరిగి తిరిగి అవస్థలు పడుతున్నామని ప్యాస్ పుస్తకాలలో నమోదు చేసి యిచ్చిన వస్త్రములు కొనటానికి ఇంకా బ్యాంకు జరుగుతున్నదని చెబుతున్నారు.

కర్నూలు జిల్లాలో ఎక్సైజు ఎగ్జిక్యూటివ్‌ల సంఘ కార్యవర్గం

కర్నూలు, మార్చి 2:

కర్నూలు జిల్లా ఎక్సైజు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

శ్రీ ఎం. విజయకుమార్ —అధ్యక్షుడు, శ్రీ ఎం. యూసన్— ఉపాధ్యక్షుడు, శ్రీ డి. వి. శాంతారావ్—కార్యదర్శి, శ్రీ ఆర్. ఆర్ ఫ్రెడ్—సహాయకార్యదర్శి, శ్రీ పి. వెంకటరావు—కోశాధికారి.

విశాఖ షిప్‌యార్డ్‌కు రు. 250 లక్షలు సబ్సిడీ

న్యూఢిల్లీ, మార్చి 2 : నౌకా నిర్మాణ పరిశ్రమకు సబ్సిడీ యివ్వడానికి కేంద్ర బడ్జెట్‌లో ఎనిమిదికోట్ల యాభయిలక్షల రూపాయలు కేటాయించబడ్డాయి.

ఇందులో కొచ్చిన్ షిప్‌యార్డ్‌కు అరు కోట్లరూపాయలు, విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్‌కు రెండు కోట్ల యాభయి లక్షల రూపాయలు లభిస్తాయి.

దేశంలో కొత్తగా రెండు నౌకా నిర్మాణ కేంద్రాల స్థాపనకు మూడు లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. ఇందుకు తగినవిగా భావించబడిన రెండు స్థలాలపై వివరంగా ప్రాజెక్టు నివేదికలు విదేశీ సంస్థల నుంచి ప్రభుత్వానికి అందాయి. 1981—82లో నౌకా పరిశ్రమ అభివృద్ధి నిధి సంఘం కోసం లాంభయినాలుగు కోట్ల లాంభయి ఎనిమిది లక్షల రూపాయలు బ్యూణం, ఇరవయి ఎనిమిది కోట్ల రూపాయల సబ్సిడీ కూడా బడ్జెట్‌లో కేటాయించబడ్డాయి.

ఏలూరు మహాసభలో మధులిమాయే ప్రకటన

"కేంద్రంలో రాజకీయ అధికారం హస్తగతం చేసుకోవడమే కిసాన్ సమ్మేళన్ లక్ష్యం"

ఏలూరు, మార్చి 2 : గ్రామీణ వ్యవస్థను పట్టణ వ్యవస్థ అన్ని విధాలా దోచుకుంటున్నదని లోక్‌దళ్ నాయకుడు శ్రీ మధులిమాయే అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ ద్వితీయ మహాసభ సందర్భంగా శ్రీ మధులిమాయే పేరెక్కడ ప్రతినిధుల సమావేశాన్ని ప్రారంభిస్తూ కిసాన్ సమ్మేళన్ లక్ష్యం రాష్ట్రాలలో పట్టణ ప్రజల ఆధీనంలో ఉన్న రాజకీయఅధికారంలోవాటాపాలుపంచుకోవడంలో పరిపుష్టంకావడం కేంద్రంలో రాజకీయ అధికారం హస్తగతం చేసుకోవడం అంతిమ లక్ష్యంగా ఉండాలని, రాజకీయ అధికారం అందిస్తేగాని గ్రామీణ ఆర్థిక పరిస్థితిలో మార్పుతేలేమని చెప్పారు.

కిసాన్ సమ్మేళన్ వ్యవసాయదారులకు న్యాయం చేకూర్చడమే కాక మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థలో మమేకమయిన మార్పు తెచ్చుటకు కృషి చేయాలన్నారు. రాజకీయాలతో సంబంధంలేని, రైతు ఉద్యమాలు అన్నమాట దక్షిణాదిన నివిపిస్తున్నది. ఇది సరయిన ఆలోచనకాదు. పట్టణ వాసులు చేతులో రాజకీయ అధికారం ఉన్నంత కాలం గ్రామీణ ఆర్థిక స్థితి మెరుగు పడదన్నారు. అంతేకాదు కు పట్టణ పేదల మీద ఎలాంటి ద్వేషము లేదని తెలుపుతూ పేదరికానికి పట్టణ గ్రామీణ బేధాలు లేవన్నారు.

చిన్న చిన్న సమస్యలవల్ల పట్టణవాసులు పీడింపబడినట్టుగా గ్రామవాసులు పీడిత పడలేరు. ఇప్పుడు శ్రీ చరణ్‌సింగ్ పుణ్యమా అని, ప్రాంతంలో చైతన్యం వచ్చింది. 1978 లో జరిగిన కిసాన్ ర్యాలీ అనే చైతన్య దీపిక తరువాతి అగ్నిజ్వాలగా మారిందన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు గిట్టుబాటు ధరకు పారిశ్రామిక ఉత్పత్తుల గిట్టుబాటు ధరకుగత 33 ఏళ్ల కాంగ్రెసు పాలనలో వ్యత్యాసం కొనసాగింది. ఆదే పరిస్థితి జనతా ప్రభుత్వం హయాములో కూడా కొనసాగిందన్నారు. జనతా ప్రభుత్వం పతిధర తగ్గించినా మిల్లుదారులు మాత్రం వస్త్రాల ధరలు తగ్గించలేదు. అలాంటి పారిశ్రామిక రంగంలో అనేక రాయితీలు లాడాలమాలీలు కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం పట చిన్న చూపు చూస్తున్నదని, వారికి కొంచెం నీరు, విద్యుత్ సరఫరా, అడపదడపా పెరుపులు సరఫరా చేస్తే వ్యవసాయ రంగం అభివృద్ధిలో అద్భుతాన్ని చూపిస్తుందన్నారు.

తొలుత శ్రీ మధులిమాయే కిసాన్ సమ్మేళన పతాకాన్ని ఆవిష్కరించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాలకృష్ణ స్వాగతం పలికారు. రాష్ట్ర కిసాన్ సమ్మేళన అధ్యక్షుడు శ్రీ వడ్డెశోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన వహిస్తూ రైతులకు వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాక, విద్యా, ఆరోగ్యము, రహదారులు, వగైరా సౌకర్యములు కల్పించాలన్నారు. రాష్ట్ర లోక్‌దళ్ అధ్యక్షులు శ్రీ గొలుపచున్న ప్రభులులు వేదికపై ఆసీనులయ్యారు.

కడప, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుండి వందలాది ప్రతినిధులు ప్రత్యేక బస్సులలో వచ్చారు. శ్రీ మధులిమాయే ప్రసంగాన్ని శ్రీ తుమ్మలచౌదరి అనువదించగా, శ్రీ అప్పారావు ప్రసంగిస్తూ, పోరాటాలు కాలువ కుడిపట్టున రిస్టు ఖానేసన్ పథకాలు మంజూరు చెయాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య అనంతరం అక్కడకు 18 కిలోమీటర్ల దూరంలోని కురిచార్లలో పాడబడులు, పెరుకబడిన యువతుల కోసం నిర్మించిన ఒక హాస్టింగ్ కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. రూ. 3.40 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ కాలనీలో 68 గృహాలు వున్నాయి.

కరీంనగర్ కలెక్టరేట్ భవనాలకు ప్రారంభోత్సవం

కరీంనగర్, మార్చి 2:

రూ. 1.9 కోట్ల ఖర్చుతో నిర్మితమైన కలెక్టరేట్ భవన సముదాయానికి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ప్రారంభోత్సవం చేశారు.

కరీంనగర్ జిల్లాలో పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో ఉత్తర భవిష్యత్తు వున్నదని ముఖ్యమంత్రి ఈసందర్భంగా ప్రసంగిస్తూ చెప్పారు.

విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, కరీంనగర్ పట్టణాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళిక అవసరమని సూచించారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ వెంకటస్వామి తమ ప్రసంగంలో వివరించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ సత్యనారాయణరావు (ప్రసంగిస్తూ, పోరాడి కాలువ కుడిపట్టున రిస్టు ఖానేసన్ పథకాలు మంజూరు చెయాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య అనంతరం ఇక్కడకు 18 కిలోమీటర్ల దూరంలోని కురిచార్లలో పాడబడులు, పెరుకబడిన యువతుల కోసం నిర్మించిన ఒక హాస్టింగ్ కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. రూ. 3.40 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ కాలనీలో 68 గృహాలు వున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహామండలి సభ్యులు, జంటనగరాలలోని స్వచ్ఛందసేవా కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం. స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మి తదితరులను చిత్రంలో చూడవచ్చు.

బ్రిటిష్ ప్రధాని విజ్ఞప్తి

రష్యా ప్రాబల్య నిరోధానికి పాశ్చాత్య దేశాల ఐక్య కృషి

న్యూయార్క్, మార్చి 2: ఆఫ్రికాలోను, పర్షియా సింధు శాఖ పొంతంలోను సోవియట్‌యూనియన్ కార కలాపాలను నిరోధించడానికి పాశ్చాత్య దేశాలు కృతనిశ్చయంతో ఐక్యం కావాలని బ్రిటిష్ప్రధాని మార్గరెట్ థాచర్ పిలుపు ఇచ్చారు.

శ్రీమతి థాచర్ అమెరికా పరటన ముగిసిన సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ పై విధంగా పేర్కొన్నారు. ఆమె వాషింగ్టన్‌లో అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్‌ను కలుసుకుని రక్షణ విదేశాంగ సమస్యల గురించి మదీర్ఘమైన చర్చలు జరిపారు. న్యూయార్క్ వచ్చిన తర్వాత ఆమె ఒక ప్రకటనలకి రష్యను నిశితంగా విమర్శించారు. థాచర్ పర్యటన విజయవంతమైనదని బ్రిటిష్ అధికారులు చెప్పారు.

పర్షియన్ సింధు శాఖ ప్రాంతంలో పని చేయడానికి వివిధ పాశ్చాత్య దేశాలతో పాటు తాము కూడా సైనిక దళాలను పంపుతామని ఇవన్నీ కలిసి కట్టుగా పని చేయవలసి వుంటుందని శ్రీమతి థాచర్ అన్నారు.

రష్యా చెప్పే సయోధ్య కు యుద్ధానికి తేడా లేదని కాని పాశ్చాత్య దేశాలు నిజమైన సయోధ్యను కోరుకున్నవని అన్ని దేశాల స్వాతంత్ర్యాన్ని గౌరవించే సయోధ్యను తాము కోరుతున్నామని అమె అన్నారు. ఎల్‌సాల్వడార్‌లో అమెరికా జోక్యాన్ని ఆమె బలపరచారు.

చైనాలో భారత మైత్రి సంఘం పర్యటన: మాదల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మార్చి 2 : చైనా—భారత్ మైత్రి సంఘం అధ్యక్షుడు శ్రీ వాంగ్—పింగ్—వాన్ ఆహ్వానంపై భారత్ చైనా మైత్రి సంఘం తరపున ఒక ప్రతినిధివర్గం వచ్చే ఏప్రిల్‌లో చైనాలో పర్యటించనున్నట్లు ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మాదల నారాయణస్వామి మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు. తమ సంఘం పార్టీలకు అతీతమైనదని, చైనాతో మైత్రి అభిలషించే చైనా— భారత్ మైత్రికి ఆవరోధాలను కల్పించే అందరికీ అన్ని రాజకీయ పక్షాల వారికీ తమ సంఘంలో స్థానం ఉన్నదని ఆయన తెలిపారు. కాంగ్రెస (ఐ) కాంగ్రెస్ (యు) సి. పి. ఐ. సి. పి. ఐ (ఎం) లోక్‌దళ్ జనతా పక్షాలైట్‌లు సంయుక్త సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు.

విద్యాబోధనకు పరిమితి : ఉపరాష్ట్రపతి కొత్తసూచన

న్యూఢిల్లీ, మార్చి 2 : విద్యాబోధనను పెక్కు ప్రయోజనాలకోసం 10+2 దశలో నిలిపి వేయాలని ఉప రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా నిన్న ప్రతిపాదించారు.

ప్రత్యేకమయిన ఉద్యోగాలకోసం ప్రత్యేకమయిన విద్య ఉండాలని శ్రీ హిదయతుల్లా ఢిల్లీ విశ్వ విద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తూ అన్నారు.

10+2దశతర్వాత విశ్వవిద్యాలయ విద్య అనేది వైద్య వృత్తి వంటి వృత్తులకు వేద పరిశోధనలకు ప్రాతిపదికగా ఉండాలని ఆయన అన్నారు.

దరఖాస్తులుకోరబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే రిజిస్టరుచేయబడినవి.
ఉద్యోగములు : 1. ఫీల్డ్ మెన్ 2. ఫీల్డ్ ఆఫీస్టెంటు 3. నర్స్ ఆఫీస్టెంటు 4. ఫీల్డ్ సేల్స్ మ్యాన్ 5. క్రాప్ టేకర్స 6. టీకింగ్ సేల్స్
జీతము: రు. 480 నుంచి రు. 750లు వరకు. అర్హతలు : 7th Pass, S S C Inter, Degree. పై విద్యార్హతలుగలవారు అగ్రికల్చర్ కోర్సులోరెగ్యులర్/పోస్టల్ ద్వారా శిక్షణపొంది జూన్/జ

రాష్ట్ర ఆదాయం, తలసరి రాబడి గణనీయంగా పెరుగుదల

హైదరాబాదు, మార్చి 2: గత ఏడాదితో పోలిస్తే వర్తమాన సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం, ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరగ గలదని ఆర్థిక మంత్రి శ్రీ జి. రాజారామ్ రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించిన ఆర్థిక సమీక్ష తెలుపుతున్నది.

1979—80 సం.లో రాష్ట్రంలోనే జరిగిన సరుకుల ఉత్పత్తిని బట్టి అంచనా వేస్తే అంతకుముందు సంవత్సరంతోటే రాష్ట్ర ఆదాయం 2.9 శాతం తగ్గింది. వ్యవసాయ ఉత్పత్తి పడిపోయి ఈ తగ్గుదలకు వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున ప్రధాన కారణమైంది.

అలాగే 70—71 సం. ధరల ప్రాతిపదికపై అంచనా వేసినపుడు తలసరి ఆదాయం రూ. 679 [78—79 సం.] నుంచి రూ. 648 కి 75—80 సంవత్సరంలో తగ్గింది.

రాష్ట్ర ఆదాయం, తలసరి ఆదాయం రెండూ 80—81 సం.లో గణనీయంగా పెరుగుతాయని ఆర్థికమంత్రి అంచనా వేశారు. అయితే ఈ పెరుగుదల ఎంతవుండేదీ ఆయన పేర్కొనలేదు.

తెలంగాణా, రాయలసీమ జిల్లాల్లో వాతావరణ పరిస్థితులు వ్యతిరేకంగా వున్నా, 80—81 ఖరీఫ్ సీజనులో అపార ధాన్యాల ఉత్పత్తి 72 లక్షల టన్నుల వరకూ వుండవచ్చునని ప్రాథమిక అంచనాలవల్ల తెలుస్తున్నది. 53 లక్షల టన్నుల పరిధాన్యం ఉత్పత్తి కాగలదని అంచనా వేశారు.

కొన్నేళ్లుగా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలవల్ల వాతావరణ పరిస్థితులను తట్టుకునే స్థితికి వ్యవసాయరంగం అభివృద్ధి కావడం ఇందుకు ప్రధానకారణం.

ప్రస్తుత సూచనల ప్రకారం వర్తమాన సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం అపార ధాన్యా ఉత్పత్తి కోటి టన్నులువుండవచ్చు. అపారధాన్యాల ఉత్పత్తి సంతృప్తికరంగా వున్నా, రాయలసీమ, తెలంగాణాలోని దుర్భిక్ష ప్రాంతాల్లో ప్రజలకు బరిగేది ఏమీ మొరుగు లేదని, వారికి తోడ్పడేందుకు ప్రత్యేక సహాయ చర్యలు అవసరమని సమీక్షలో తెలిపారు.

ఇక పారిశ్రామికరంగాన్ని పరిశీలిస్తే, గత ఏడాది జనవరి —జూలైమధ్య కాలంలో విద్యుచ్ఛక్తి కొరతవల్ల ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతిన్నది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో పోల్చితే ఉత్పత్తి తగ్గుదల 6.1, శాతం వున్నది.

సకాలంలో వర్షాలు పడటంవల్ల విద్యుత్ ఉత్పత్తి పరిస్థితి మెరుగై రాష్ట్రంలో తిరిగి పారిశ్రామిక ఉత్పత్తి పుంజుకున్నది. ఇందువల్ల 1980 సం.లో ఆగస్టు—డిసెంబరు మధ్య పారిశ్రామిక ఉత్పత్తి అంతకుముందు సంవత్సరం ఇదే కాలంలో పోల్చితే 4.7 శాతం పెరిగింది. అయితే మొదటి ఏడు నెలల్లో ఉత్పత్తి తగ్గుదల అధికంగా వుండటంవల్ల మొత్తం ఏడాదికి 1979 సం. కంటే ఉత్పత్తి 1.8 శాతం తగ్గింది.

1980 సం. మొదటి పది నెలల్లో కార్మిక రంగంలో పరిస్థితి చెప్పుకోదగినంతగా లేదని, వారికి తోడ్పడేందుకు ప్రత్యేక సహాయ చర్యలు అవసరమని సమీక్షలో తెలిపారు. పేర్కొన్నారు.

ఫిబ్రవరి 24 వ తేదీన తెనాలి సమీపంలోని సంగం క్షీరక్షేత్ర ఆవరణలో జరిగిన పాలఉత్పత్తిదారుల సమావేశంలో భారత క్షీర పరిశోధన అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వి. కురియన్ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

మద్రాసు మార్కెట్

వేరుశనగనూనె, నువ్వులనూనె, కొబ్బరినూనె ధరల తగ్గుముఖం

మద్రాసు, మార్చి 2: బొంబాయి విపణిలో వేరు శనగ నూనె ధర తగ్గుముఖం పట్టడంతోను, దక్షిణ ఆర్కాటు ఉత్తర ఆర్కాటు జిల్లాలలో వేసవివంట వచ్చే వారంలోనే మార్కెట్‌కు రానున్న దన్న వార్తలు రావడంతోను ఇక్కడ వేరు శనగ నూనె ధర క్రమేపీ తగ్గవారంభించింది. ఈ వారారంభంలో క్వింటాల్ రు. 1300గా వున్న ధర మంగళవారం, బుధవారం నాటికి రు. 1280కి తగ్గింది.

శుక్రవారం నాడు మాత్రం క్వింటాల్‌కు 20 రూపాయలు పెరిగింది. మార్చి 7 న బట్వాడా కోసం క్వింటాల్ రు. 1285 చొప్పున 28 క్వింటాళ్ల నూనె బేరం జరిగింది. వారం రోజుల తర్వాతబట్వాడా చేసే పద్ధతిలో ఈ వారారంభంలో అంటే మంగళవారం నాడు క్వింటాల్ రు. 1250 గాను బుధవారం నాడు 1220 రూపాయలుగాను ధర పలికింది. అయితే వ్యాపారం జరగలేదు. స్పాట్ మార్కెట్‌లో క్వింటాలుకు రు. 1300 చొప్పున 57 క్వింటాళ్ళ నూనె రు. 1280 చొప్పున 142 క్వింటాళ్ళ నూనె అమ్మకం జరిగింది. నిన్న అమ్మకం ధర రు. 1310గా చెప్పబడింది. పామోలిన్ విపణిలో మందకొడిగా వుంది. వారారంభంలో ఏమీ వ్యాపారం లేదు. సోమవారంనాడు క్వింటాల్‌రు. 1280గా వున్న ధర బుధవారం నాటికి రు. 1300 గాను, శుక్రవారం నాటికి రు. 1310 గాను వున్నది. గురువారం నాడు క్వింటాల్ రు. 1300 చొప్పున 85 క్వింటాళ్లు శుక్రవారం నాడు క్వింటాల్‌కు రు. 1310 చొప్పున 190 క్వింటాళ్ళ పామోలిన్ అమ్మకం జరిగింది.

వేరుశనగ గింజలు ఈ వారారంభంలో రోజుకు 60 టన్నులు రాగా తమరాను 70 టన్నులకు పెరిగింది. గింజల ధర 80 కిలోకి బస్తాకు 480 రూపాయల నుంచి రు. 435 రు. 440 లకు తగ్గింది. కంజీవరం, వృద్ధాచలం, తిరుకోయిలూరులలో రోజుకు 150 నుంచి 300 బస్తాల వరకు వేసవి వంటవస్తోంది. వచ్చేవారంలో దీని పరిమాణం బాగా పెరగవచ్చుననుకొంటున్నారు.

విల్లుపురం, తిరుకోయిలూరు, వృద్ధాచలంలో నువ్వులు రోజుకు 300 నుంచి 400 బస్తాల వరకు వస్తున్నాయి. బస్తా ధర 450 రూపాయల దరిదాపుల్లోవుంది.

కొబ్బరి నూనె ధర డబ్బాకు వాలుగు రూపాయలు తగ్గింది. ఇప్పుడు16 కిలోల డబ్బా ధర 304 రూపాయలుగా వుంది. అముదం నూనె ధర 865 నుంచి860 రూపాయలకు తగ్గింది.

మార్కెట్ ధరలు

మద్రాసు, మార్చి 1: గత వారం మార్కెట్టుధరలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి:

బియ్యం మొదటి రకం: (నెల్లూరు):

75 కె.జి.	రూ. 235—240
రెండవరకం	రూ. 220
జయ క్వింటాల్	రూ. 220—230
సాన్న 75కె.జి.	రూ. 265—275
ఆంధ్ర ముస్సూరీ (75కె.జి) పాతవి	రూ. 210
(100కె.జి) కొత్తవి	రూ. 240
విల్లం	రూ. 3.00—3.60
ఉప్పుడు బియ్యం	
ఆంధ్ర (100 కె.జి.) మసూరి	240—250
ఆంధ్ర (100 కె.జి) ఉప్పుడు బియ్యం	రూ. 230—240
విల్లూర కె.జి.	రూ. 2.80—3.60
ముతక ధాన్యాలు:	
సజ్జ క్వింం.	రూ. 150
జొన్న క్వింం.	రూ. 150
రాగి క్వింం.	రూ. 180
శనగలు (99కె.జి)	రూ. 415—420
తనువప్పు (99కె.జి)	రూ. 490—500
విల్లూరధర కిలో	రూ. 5.20
కందులు క్వింం.	రూ. 315—350
కందిపప్పు క్వింం.	రూ. 450—560
విల్లూర ధర కిలో	రూ. 4.80—6.00
మినుములు క్వింం.	రూ.275—300
మినప పప్పు 90 కె.జి.	రు. 345—360
విల్లూరధర కిలో	రూ. 3.80—4.80
పెసలు క్వింం.	రూ. 410
పెసరపప్పు 90కె.జి.	రు. 430—460
విల్లూరధర కిలో	రూ. 5.35—5.80
మిరపరాంనాడ్ క్వింం.: పాతవి,	650—700
కొత్తవి	రూ. 700—750
పారి [పాతవి]	రూ. 550—600
కొత్తవి	రూ. 750—770
విల్లూరధర కె.జి.	రూ. 7.00—7.50
ధనియాలు(గుంటూరు) క్వింటాలు.	600—700
గుంతకల్లు	రూ. 550—600
విల్లూరధర కిలో	రూ. 8.00—8.50
వెల్లుల్లి క్వింం.(పెద్దవి)	రు. 240—250
చిన్నవి	రు. 140—150
విల్లూరధర కిలో	రు. 3.00—3.50
చింతపండు క్వింం.	
1980 ప్రత్యేక క్రిష్టం	రు. 650—660
1వ రకం	రూ. 600—620
2వ రకం	రూ. 550—570
చవక రకం	రు. 450—500
1981 [ప్రత్యేక క్రిష్టం]	రూ. 675—700
1వ రకం	రూ. 560—600
2వ రకం	రూ. 450—500
చౌక రకం	రూ. 400—425
విల్లూరధర కె.జి.	రూ. 5.50—8.00
విల్లం క్వింం. పెసల్	రూ. 400—420
మొదటి రకం	రూ. 380—390
రెండవరకం	రూ. 360—370
విల్లూర ధర కె.జి.	రూ. 4.00 -4.50
గోధుమరంగు పంచదార:	
మొదటిరకం క్వింం.	రు. 360—370
రెండవరకం	రూ. 350—355
కుంకుడు కాయలు క్వింం.	
పాతవి	రు. 350—360
కొత్తవి మొదటి రకం	రూ. 410—425
రెండవ రకం	రు. 380—400
విల్లూర కిలో	రూ. 5.50
నువ్వు	
నేలం క్వింం.	రూ. 400
ఈరోడ్	రూ. 300—320
విల్లూరధర కె.జి.	రూ. 5.50—6.00

— ○ —

హిందువులు అల్పసంఖ్యాకులన్న కాగల ప్రమాదం: ఆర్. ఎస్. ఎస్. నాయకుని ఆవేదన

రాజమండ్రి, మార్చి 2: భారత దేశంలో స్థితిగతులు ఈ విధంగానే కొనసాగితే హిందువులు అల్ప సంఖ్యాకులు కాగల రవడంలో ఎటువంటి సందేహము లేదని, జిల్లా ఆర్. ఎస్. ఎస్. సంఘ్ చాలక్ డా. గోలి శ్రీరాములు ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా ఆర్.ఎస్.ఎస్. సీతాకాల శిబిరంలో ప్రసంగిస్తూ, మెజీరం, కేరళ, అండమాన్ మరి 27 జిల్లాల్లో హిందువులు అల్ప సంఖ్యాకులుగా ఉన్నట్లు జనాభా లెక్కలు నిరూపిస్తున్నాయని, సహ క్షేత్ర ప్రచారక్ డా. శేషాద్రి తెలిపారు.

శిబిరంలో మొత్తం 250 మంది ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు జిల్లా 40 ప్రాంతాల నుంచి వచ్చిన వారు పాల్గొన్నారు. అటు తర్వాత శ్రీ శేషాద్రి అనేక జాతీయ అంతర్జాతీయ సమస్యలను వివరించారు.

శ్రీ మద్దాల వీరరాజును ప్రత్తిపాడు తాలూకా సంఘ చాలక్, డి. దక్షిణామూర్తిని చిల్లంగి గ్రామ వ్యవస్థా ప్రముఖ్‌గా, శ్రీ ఈరంకి సత్యానందాన్ని రాజమండ్రి ప్రాంత ప్రముఖ్‌గానియమించినట్లు డా. గోలి శ్రీరాములు ప్రకటించారు.

కాపవరంలో కుట్టుపని శిక్షణ కేంద్రం

కోరుకొండ, మార్చి 2: తూర్పు గోదావరిజిల్లా కోరుకొండ సమితి కాపవరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి పథకం క్రింద మహిళల కుట్టు విషయ శిక్షణా కేంద్రానికి శాసన సభ్యుడు శ్రీ వర్రే పద్మరాజు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కె. వి. నాయుడు అధ్యక్షత వహించారు. సమితి బి. డి. ఓ. శ్రీమతి శిరీషకుమారి నివేదిక సమర్పించారు.

పది కుట్టు మిషనుల పంపిణీ చేశారు. ఎస్. ఎస్. డి. ఎ. ప్రాజెక్టు ఆఫీసర్ అధికారి శ్రీ కృష్ణమోహన కేంద్రం ప్రాముఖ్యతను వివరించారు.

శ్రీమతి టి. ఎం. వాన్పీ వందనసమర్పణ చేశారు.

బియ్యం లారీలు స్వాధీనం

పీఠాం, మార్చి 1: ఇక్కడకు సమీపంలోని కడవకుదురుఇంకొల్లు రోడ్డు జంక్షన్ వద్ద, రెండు బియ్యపు లారీలను ఒంగోలు జిల్లా సప్లయీ ఆఫీసరు పీఠాం, ఒంగోలు పుడ్ ఇన్‌స్పెక్టర్ల సహకారంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు లారీలలోను ఒకటి జాంద్రపేట మిల్లు నుండీ, రెండవది ఏరుచూరు మిల్లు నుండీ బయలు దేరినట్లు, రేటు చట్టానికి సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించబడినందువల్ల, రెండు లారీలలోని సుమారు రు. 18వేల విలువ చేసే 216 బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలియజేశారు.

54 వ రోజు

19 వ రోజు

125 వ రోజు





15 శాతం సుంకంవల్ల పత్రికలు మూతపడే ప్రమాదం

న్యూఢిల్లీ, మార్చి 2: బడ్జెట్‌లో న్యూస్‌ప్రింట్ దిగుమతిపై 15 శాతం కస్టమ్స్ సుంకం విధించడంవల్ల అఖిలభారతీయ లఘు వార్తాపత్రికల సంపాదకుల సమావేశం విచారం వ్యక్తం చేసింది.

తక్షణం ఈ పన్ను ఉపసంహరించాలని సమావేశం అధ్యక్షుడు శ్రీ ప్రమోద్ అయ్య నేడా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

దీనివల్ల చిన్న తరహా వార్తాపత్రికల అభివృద్ధికి అవరోధం గలదనీ, వార్తాపత్రికల ధరలు పెరుగుతాయనీ, మరోవైపు చిన్నతరహా వార్తాపత్రికల ప్రచురణ నిలిచిపోయే ప్రమాదం కూడా ఉందని ఆయన అన్నారు.

మరోవిధంగా పత్రికాస్వేచ్ఛకు ఇది ఆటంకం కాగలదనీ, చిన్నతరహా, మధ్య తరహా వార్తాపత్రికల మధ్య వ్యత్యాసం పెరిగి అవకాశముందని ఆయన అన్నారు.

కొత్త పన్నులవల్ల రు. 662 కోట్లు రాబడి

న్యూఢిల్లీ, మార్చి 2: 1981—82లో కేంద్ర, రైల్వేబడ్జెట్‌లు రెలిఫోస్ రేట్ల పెంచివు ద్వారా కేంద్రం అదనంగా సేకరించే ద్రవ్యాధారాల మొత్తం రు. 662 కోట్ల దాకా వుంటుంది.

రైల్వే బడ్జెట్‌లో ప్రయాణికులచార్జీల పెరుగుల రవాణా చారీలు పెంచడంద్వారా రు. 356 కోట్లు ఎస్తుంది. రెలిఫిన్ చార్జీలు పెంచడం ద్వారా పూర్తి సంవత్సరంలో రు. 35 కోట్లు వస్తుంది.

మిగిలిన లోటుపాటులో ప్రతిపాదించిన కేంద్ర బడ్జెట్‌లో అదనంగా సమీకరించే రు. 271 కోట్లు ఈ విధంగా వుంటుంది. కస్టమ్స్ ద్వారా రు. 282.400 కోట్లు, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ ద్వారా రు.28.52 కోట్లు. ఈ రెండూ కలిపి మొత్తం రు. 311.22 కోట్లు అవుతుంది. అందులో కేంద్ర ఎక్సైజ్ క్రింద రాష్ట్రాలకు వాటా రు. 11 కోట్లు పోతుంది. ఇదాయపు పన్నులో రాయితీలు ప్రకటించినందున కేంద్రానికి రు. 29 కోట్లు రాబడి తగ్గుతుంది. ఆదాయపు పన్ను క్రింద రాష్ట్రాలకు నష్టం రు. 866 కోట్లు. కేంద్రానికి నికరంగా ఆదనపు రాబడి రు. 2,771 కోట్లుగా వుంటుంది.

81—82 లో 2800 కోట్లు బుణ సేకరణ

న్యూఢిల్లీ, మార్చి 2: కేంద్ర ప్రభుత్వం 1981—82 సంవత్సరం బడ్జెట్‌లో పెట్టబడికై బహిరంగ బజారునుండి 2800 కోట్ల రూపాయల రుణాన్ని సేకరిస్తుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2604 కోట్ల రూపాయల రుణాన్ని లభ్యంచేసుకుంది.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో నాలుగు దఫాలుగా ఆర్థిక సంస్థలనుండి రుణాన్ని సేకరిస్తుంది. దీనితో బాటు విదేశాలనుండి అభివృద్ధి కార్యక్రమాలకై ఒక వేయి కోట్ల రూపాయల అప్పు తీసుకోవడానికి బడ్జెట్‌లో వ్యవస్థ పొందుపరిచారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 818 కోట్ల రూపాయల విదేశీరుణం లభించింది.

బేరర్ బాండ్ల ద్వారా 800 కోట్ల రూపాయలు లభిస్తాయని అంచనా, ఏప్రిల్ 30వ తేదీవరకు బేరర్ బాండ్లద్వారా ధనంసేకరించే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి ఈ సంవత్సరం ఆర్థిక సహాయం లభించే అవకాశం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తం 534 కోట్ల రూపాయలు లభించినప్పటికీ వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఈ విషయమై పేర్కొనలేదు. (హి.స.)

ఎయిడెడ్ టీచర్లకు ఎల్. టి. సి మంజూరు చేయాలని విజ్ఞప్తి

కడప, మార్చి 2 రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ కడపజిల్లా శాఖ సర్వసభ్య సమావేశం శ్రీ జి. వీరారెడ్డి అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ పి. చలమయ్య నివేదిక సమర్పించారు. రిటైర్డు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. నాలపరెడ్డి ఉపాధ్యాయుల సంఘ నిర్మాణమును గూర్చి వివరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. పాండురంగయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్తులో ఉపాధ్యాయులకు జరుగుతున్న జాప్యమును గూర్చి తెలియజేశారు. శ్రీ యం. వెంగయ్య మాట్లాడుతూ, మంజూరు అయి ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చెయాలనికోరారు. శ్రీ వి. వి. సుబ్బారావు ప్రసంగిస్తూ సెక్షన్ గ్రేడ్ పోస్టుల వేతన నిర్ణయములో జరిగిన అవకతవకలను ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లు తమ విచారమును వెలిబుచ్చారు. కార్యదర్శి శ్రీ కె. రామస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎలాంటి జాప్యము లేకుండ ప్రతి విడెంటు ఫండు అప్పులను, వివాహపు అడ్వాన్సులను, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

శాసనమండలి సభ్యులు శ్రీ పి. భుజంగరావు మాట్లాడుతూ, ప్రభుత్వోద్యోగులకు వర్తించే యల్. టి. సి. ఎయిడెడ్ సంస్థలకు కూడా కల్పించాలని, విజ్ఞప్తి చేశారు.

దొంగల అరెస్టు

పులివెందుల, మార్చి 2: చింతల జాటూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి గంగిరెడ్డి, తిరిగిరెడ్డి రామకృష్ణారెడ్డి అను ఇద్దరు వ్యక్తులను పులివెందుల సబ్ ఇన్స్పెక్టరు శ్రీ జడ్. ప్రభాకర్ ఇటీవల అరెస్టు చేశారు. వారి వద్ద నుండి దొంగిలించబడిన ఆరు మోటారు స్పార్కిన్లను, రెండు జి. వి. పైపులను ఆయన స్వాధీనము చేసుకొన్నారు. కేసు నమోదు చేసి వారిని జుడిషియల్ కస్టడీకి పంపారు. దొంగిలించబడిన ఎస్తులు విలువ రు. 5000లు వుంటుందని ఆయన తాను పంపిన రిపోర్టులో తెలియజేశారు.

తస్కరించిన గడియారాల స్వాధీనం

పులివెందుల పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ జడ్. ప్రభాకర్ ఇటీవల గ్రామానికి చెందిన అరుమూరు మస్తాన్, డి. చంద్రశేఖర రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి తస్కరించిన చేతిగడియారములు, కైనమ్ పీనుగడియారములు, గుడ్డలు, మరికొన్ని చిల్లర వస్తువులను స్వాధీనము చేసుకొన్నారు. కేసు నమోదు చేసి వారిని జుడిషియల్ కస్టడీకి పంపారు. ఇదిలోగా పై ఇద్దరు వ్యక్తులపై నాలుగు కేసులు నమోదైనట్లు, ఇంకనూ విచారణలో యున్నట్లు సబ్ ఇన్స్పెక్టరు తమ నివేదిక తెలియజేశారు.

మహిళా మండలి భవనానికి శంకుస్థాపన

కరీంనగర్, మార్చి 2: సిరిసిల్ల తాలూకా తంగెళ్ళపల్లిగ్రామం మహిళా మండలి భవనానికి జిల్లాకలెక్టర్ శ్రీ కె. ఎస్. శర్మ శంకుస్థాపన చేశారు.

గ్రామీణ పునర్నిర్మాణానికి యువకులు స్వచ్ఛందంగా తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కరువు నివారణ పనుల క్రింద గొట్టపు బావుల నిర్మాణానికి స్వచ్ఛందంగా నిధులుతేలా లుంచాలని మాననీయ సభ్యుడు శ్రీ జి. భూపతి కోరారు.

సభకు మాజీ శాసన సభ్యుడు శ్రీ జి. సర్వింగ్ రావు అధ్యక్షత వహించారు. [హిం. స.]

అష్టావధానం

ఉరవకొండ, మార్చి 2: ఉరవకొండ తాలూకాలోని ఆమిద్యాల గ్రామ పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ నరాల రామిరెడ్డిచే అష్టావధాన కార్యక్రమము నిర్వహించబడింది. అనంతపురం జిల్లాసమితి డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎస్. సూర్యచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు గొల్లపిచ్చి వాసుదేవశాస్త్రి నిషిద్ధాక్షరిని, పి. ఎస్. కాంత రావారావు సమస్యను, ఆర్. వాసుదేవాచార్య వస్తాక్షరిని, జి. రామచంద్రరావు దత్తపదిని, జి. గురుమూర్తి ఆశువును, కె. రామకృష్ణయ్య అప్రస్తుత ప్రబంధమును, కుమారి బి. సుంగమ్మగారు వర్ణనము నిర్వహించి పృచ్ఛకులుగా వ్యవహరించారు.

కార్యక్రమసంచాలకుడు అవధాని శ్రీ నరాల రామిరెడ్డిని శ్రీయుతులు ఎస్. సూర్యచంద్రారెడ్డి, ఆమిద్యాల గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీరాములు రు. 116ల చొప్పున అందజేసి సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. ఎస్. రామమూర్తి పండుకు సమర్పణ చేశారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

హుజూరాబాదు, మార్చి 2:— కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకాలో మార్చి 14వ నుండి 17 వరకు తృతీయ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు జరుగగలవు. ఆర్థిక, క్రీడాశాఖల మంత్రి శ్రీ రాజారాం పై పోటీలను ప్రారంభిస్తారు.

ఆంధ్ర హాకీ అసోసియేషన్ హైదరాబాద్ హాకీ అసోసియేషన్ అనుబంధ సంస్థలు మాత్రమే పై పోటీలో పాల్గొనుటకు యోగ్యత కలవి.

మార్చి 4వ తేదీలోగా పాల్గొనదలచిన అనుబంధ సంస్థలు ప్రవేశరుసుము [ఎంట్రీ ఫీజు] రు. 50లతో పై తేదీలోగా "సర్దార్ పటేల్ యంగ్ ఫ్రెండ్స్‌క్లబ్ హుజూరాబాద్ టోర్నమెంట్స్ ముఖ్య నిర్వాహకులు శ్రీరాజబ్బరెడ్డి, భోజబసవరెడ్డి ఉచితం.

థాచర్, వాల్డహీమ్ చర్చ

న్యూయార్క్, మార్చి 2: బ్రిటిష్ ప్రధాని కార్యదర్శి మార్గరెట్ థాచర్‌తో సమావేశమైన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్ వాల్డహీమ్ నమీబియా స్వాతంత్ర్యం గురించి చర్చించారు.

ఇదిగాక అఫ్ఘనిస్తాన్, కంపూచియా వ్యవహారాలను గురించి కూడా ఆయన శ్రీమతి థాచర్‌తో చర్చించారు.

వివాదగ్రస్త ప్రాంతాలకు ఒక తటస్థ సైన్యాన్నిపంపాలనీ, తటస్థ సైన్యాన్ని రూపొందించాలని శ్రీమతి థాచర్ వాల్డహీమ్‌ను కోరారు. సోవియట్ సామ్రాజ్య విస్తరణవాదాన్ని వ్యతిరేకిస్తూ, పశ్చిమ ఐరోపాదేశాలు, జపాన్ మధ్య సదవగాహన ఏర్పడాలని అన్నారు. (హి. స.)

చింతపండు, మిర్చి ధరలు పెరుగుదల

హైదరాబాదు, మార్చి 1: తెలంగాణా ప్రాంతంలోని వివిధ మార్కెట్‌లలో ఈ వారాంతంలో వ్యవసాయోత్పత్తుల ధరలు ఈక్రింది విధంగా వున్నాయి.

ధాన్యం:

వరంగల్‌లో ధాన్యం మసూరి రకం క్వింటాలు ధర రు. 139 వద్ద నిలకడగా వున్నది. ఖమ్మంలో రు. 129 నుండి రు. 130కి పెరిగాయి. నిజామాబాద్‌లో ముక్కులు రు. 136 నుండి రు. 146.25 పైసలు ఎక్కువకు అమ్మాయి.

వరంగల్‌లో సురేఖ రకం రు. 128 నుండి రు. 130కి పెరగగా, ఖమ్మంలో రు. 124 నుండి రు. 125.25 పైసలు తక్కువకు అమ్మాయి.

బియ్యం:

హైదరాబాదులో సాంబారు మొదటిరకం రు. 300 నుండి రు. 310కి పెరిగాయి. రెండవరకం రు.235 వద్ద స్థిరంగా వున్నాయి హైదరాబాద్‌లో మసూరి మొదటిరకం రు. 292 నుండి రు. 302కి పెరిగాయి. రెండవరకం రు.230 వద్ద స్థిరంగా వున్నాయి

జొన్నలు.

హైదరాబాద్‌లో తెల్లజొన్నలు రు. 180 నుండి రు. 185కి పెరిగాయి. నిజామాబాద్‌లో రు. 180.25 పైసలు అమ్మాయి హైదరాబాద్‌లో పచ్చజొన్నలు రు. 130 నుండి రు. 135కి పెరిగాయి.

సజ్జలు:

హైదరాబాద్‌లో సజ్జలు రు. 117 నుండి రు. 124కి పెరుగగా, ఖమ్మంలో 114.25 పైసలు నుండి రు. 100కి తగ్గాయి.

గోధుమలు:

హైదరాబాదులో బన్సీ గోధుమలు, రు. 220 నుండి రు. 240కి పెరిగాయి. సర్బతి రకం రు. 195 వద్ద స్థిరంగా వున్నాయి.

కందులు:

నిజామాబాద్‌లో కందులు రు. 300 నుండి రు. 305కి పెరిగాయి. వరంగల్‌లో రు. 280 వద్ద స్థిరంగా వున్నాయి. ఖమ్మంలో రు. 299.25 పైసలు నుండి రు. 290కి తగ్గాయి.

మినుములు

నిజామాబాద్‌లో మినుములు రు. 255 నుండి రు. 252, ఖమ్మంలో రు. 270 నుండి రు. 268 కి తగ్గాయి.

పెసలు:

నిజామాబాద్‌లో పెసలు రు. 300 నుండి రు. 305కి పెరిగాయి. వరంగల్‌లో రు. 310 నుండి రు. 330 పెరిగాయి హైదరాబాద్‌లో రు. 400కి అమ్మాయి.

సెనగలు

హైదరాబాద్‌లో సెనగలు రు. 423 వద్ద స్థిరంగా వున్నాయి. నిజామాబాద్‌లో రు. 396 నుండి రు. 410కి పెరగగా, వరంగల్‌లో రు. 405 నుండి రు. 395కి తగ్గాయి.

నేరుశెనగలు:

ఖమ్మంలో నేరుశెనగలు రు. 381 నుండి రు. 370కి తగ్గాయి.

ఆముదాలు

హైదరాబాదులో ఆముదాలు రు. 287 నుండి రు. 295కి పెరిగాయి. ఖమ్మంలో రు. 285కి అమ్మాయి.

మిర్చి

హైదరాబాద్‌లో మిర్చి [పేలరకం] రు. 680 నుండి రు. 710కి, వరంగల్‌లో రు. 790 నుండి రు. 798కి పెరిగాయి. నిజామాబాద్‌లో రు. 680 నుండి రు.690కి పెరగగా, ఖమ్మంలో రు. 665 నుండి రు. 660కి తగ్గాయి.

హైదరాబాద్‌లో మిర్చి (పాట్టిరకం రు. 445 నుండి రు. 460 పెరిగాయి.)

పసుపుకొమ్ములు:

హైదరాబాద్‌లో పసుపుకొమ్ములు(పెద్దరకం) రు. 200 నుండి రు. 230కి,నిజామాబాద్‌లో రు. 204 నుండి రు. 230కి పెరిగాయి. హైదరాబాద్‌లో పాట్టిరకం రు. 240నుండిరు. 285కి పెరగగా, నిజామాబాద్‌లో రు. 246 నుండి రు.205కి తగ్గాయి.

ఉల్లిపాయలు;

హైదరాబాద్‌లో ఉల్లిపాయలు రు. 55 నుండి రు. 50కి తగ్గగా, నిజామాబాద్‌లో రు. 35.45 పైసలు నుండి రు. 38.75 పైసలు ఎక్కువకు అమ్మాయి. వరంగల్‌లో కూడా రు. 40 నుండి రు. 44.45 పైసలు, మార్కెటు అమ్మకాలు పోయాయి.

ధనియాలు

హైదరాబాద్‌లో ధనియాలు రు. 540 నుండి రు. 550కి పెరగగా, వరంగల్‌లో రు. 555 నుండి రు. 532కి తగ్గాయి.

చింతపండు:

హైదరాబాదులో చింతపండు ధర రు. 560 నుండి రు. 600కి పెరిగింది.